ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమ వారం, మార్చి 7, 2011

పధ్నాల్గవ సమావేశము, సంపుటము II, నంబరు. 5

వికృతి నామ సం. మాఘ బ. 3

**MONDAY, THE 7TH MARCH, 2011**

**FOURTEENTH SESSION, VOLUME II, NO. 5**

**16 PHALGUNA, 1932 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## సోమ వారం, మార్చి 7, 2011

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. ప్రకటన.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

4. ధరల పెరుగుదలపై లఘు చర్చ.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2011,** మార్చి 7వ తేది, సోమ వారం
పధ్నాల్గవ సమావేశపు పదకొండవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ అధ్యక్షులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

*( సభ సమావేశమవగానే ప్రతిపక్ష సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు. )*

----

MR. CHAIRMAN: Now, Question Hour.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం) ః అధ్యక్షా, ఒక వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను. With your permission, I may be permitted, నేను తెలియజేస్తాను. విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ క్రింద విశాఖపట్టణం జిల్లాలోని భీమిలి దగ్గర విలువైన ప్రభుత్వ భూములున్నాయి. ఆ భూముల నుండి ఇందిరా గాంధీ జూ పార్క్ కోసం 50 ఎకరాలను కేటాయించారు. అక్కడున్న సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి జూ పార్క్ కోసం కేటాయించిన భూముల నుండి రూ.250 కోట్లు విలువైన దాదాపు 10 ఎకరాల భూమిని డాల్ఫిన్ అనే ప్రయివేట్ సంస్థకు లీజుకు ఇవ్వడానికి అవసరమైన రెకమండేషన్‌ను ఈ ప్రభుత్వం చేసింది. ఎవరికో ప్రయివేటు వ్యక్తికి విలువైన ప్రభుత్వ భూమిని ధారాదత్తం చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయడమనేది అన్యాయం. రాష్ట్ర ప్రయోజనాలను, ప్రజల ప్రయోజనాలను రక్షించడానికి తీసుకోవలసిన చర్యలు సరైన మార్గంలో ఉండటానికి వీలుగా చర్చకు అవకాశం ఇవ్వమని మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Sir, I am not allowing. Please come with different motion under Rule 70 then only I will consider. ఇది వాయిదా తీర్మానం క్రింద ఎలా వస్తుంది?

MR. CHAIRMAN: Now, Question Hour.

The first adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the need to discuss about the allotment of 56 Acres of Government Land worth 250 Crores of Rupees to Private Influential persons on the pretext of Tourism Development is disallowed.

The second and the last adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss about the Non-Implementation of Assurances given by the Government pertaining to the Gram Sevaks in the year 2009 and to increase salary to Rs.5,000/- and D.A. to Rs.100/- is disallowed.

శ్రీ చేరుపల్లి సీతారాములు (నల్గొండ) ః అధ్యక్షా, గ్రామ సేవకుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. 2009 వ సంవత్సరంలో గ్రామ సేవకులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసినప్పుడు ప్రభుత్వం వారితో చేసుకున్న ఒప్పందం అమలు జరుగక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కేవలం వారికి గౌరవ వేతనంగా ఇచ్చే రూ.1700ల జీతంతో ఈరోజుల్లో ఏ విధంగా బ్రతకాలి? కనీస వేతనాల చట్టం అమలు జరగడం లేదు. గ్రామ సేవకులుగా పని చేస్తున్న వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన పేదవారే అధికంగా ఉన్నారు. ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం అమలు చేయకపోవడమనేది చాలా అన్యాయం. ఆ ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాల్సిన అవసరం ఉంది. వాళ్ల ఉద్యోగాలను క్రమబద్దీకరించాలి. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలి. వాళ్లు చేసేది పార్ట్‌టైం ఉద్యోగమైనా 24 గంటలు సేవ చేయవలసి వస్తోంది. ఇది చాలా అన్యాయం. అందువలన వారు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించే కార్యక్రమాన్ని పెట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం నడుస్తోంది. వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, వాయిదా తీర్మానం ఇవ్వడం జరిగింది.

MR. CHAIRMAN: Sir, I am not allowing. You come with any short notice. There are number of questions in your name. What do you say, did you raise? It's alright you please put one short notice.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, రూలు 70 క్రింద, 311 క్రింద ఇస్తే చర్చకు రావడం లేదు.

MR. CHAIRMAN: One short announcement to be made.

**ANNOUNCEMENT**

I am to announce to the House that an orientation programme on the utilization of Laptop Computers to be provided to all the Hon'ble Members of the Legislature is being organized in the Committee Hall No. 3 of the Assembly Building from 7th March 2011. Today at 11.30 A.M i.e., on 07.03.11, all the Hon'ble Members are requested to attend the programme without fail.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ మహమ్మద్ జానీ ః అధ్యక్షా, దీనికి సంబంధించి అవసరమైన నిధులను ఆర్థిక శాఖా మాత్యులు మంజూరు చేశారు.

MR. CHAIRMAN: Always he will be ready. He is also attending the meeting at 11.30 A.M. No problem, we will take care of it.

MR. CHAIRMAN: Now, Question Hour.

## అనాథ విద్యార్థుల స్కూలు అడ్మిషన్‌లలో కుల ధృవీకరణ పత్రాలు

LCQ No. 5307 (71)

SRI Kapilavai Dileep Kumar

Will the Minister for Indira Kranthi Patham, Women Development, Child Welfare & Disabled Welfare be pleased to state:

a) Whether it is a fact that orphans are being asked to produce caste and Other certificates in educational and other institutions for admissions; and

b) If so, the steps being taken in the matter?

MINISTER FOR WOMEN, CHILDREN, DISABLED & SENIOR CITIZENS (JJ)
(SMT V. SUNITHA LAXMA REDDY)

a) Yes Sir.

b) The Government have issued orders vide G.O. Ms. No. 34, WDCW & DW (DW.A1) Department, Dt.27.09.2008 extending all the benefits like enhanced Post-Matric Scholarships and reimbursement of fees etc., to complete orphans whose caste is not known on par with Scheduled Castes with effect from the year 2008-2009 and also issued certain guidelines thereon. The Government have also issued orders in G.O. Ms. No. 47, WD W & DW (JJ) Department, Dt.31.08.2010 extending the benefits of reservation to orphans i.e., upto 3% of the seats for orphans in the age appropriate class in Residential Institutions of Tribal Welfare, Social Welfare, B.C Welfare Minorities welfare and A.P., Residential Educational Institutional Society and also issued certain guide lines to issue orphans certificate.

డా. కె. నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, అవునని మంత్రి గారే సమాధానం చెప్పారు. ఇటీవల స్వచ్ఛంద సంస్థలన్నీ కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో, సార్, మీకు ధృవీకరణ పత్రం ఉంది కాబట్టి సిమ్ కార్డు కొనుక్కోగలిగారు. ఏ గుర్తింపు కార్డు లేని మేము సిమ్ కార్డు కొనుక్కోవాలంటే ఏమి చేయమంటారని బహిరంగంగానే ఒక మంత్రి గారి ఎదుట వాళ్లు అడగడం జరిగింది. అనాథ బిడ్డలను కూడా కుల ధృవీకరణ పత్రం తీసుకురమ్మని లేక నివాస ప్రాంతం ధృవీకరణ తీసుకురమ్మని అడుగుతున్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాలు క్రింది స్థాయిలో ఎక్కడా అమలు కావడం లేదు. ఈ మార్గదర్శక సూత్రాలపై అధికారులకు అవగాహన ఉండడం లేదు. అనాథబిడ్డల బాధ్యతలను చూస్తున్న స్వచ్ఛంధ సంస్థలతో మంత్రి గారు ఒక సమావేశం ఏర్పాటు చేస్తే అనేక ఉదాహరణలు తెలియజేస్తాను. ఈ మధ్య కాలంలో అనాథ బిడ్డలతో మంత్రి గారు ఎప్పుడైనా సమావేశం అయ్యారా అని అడుగుతున్నాను. మంత్రి గారేమో సమాధానంలో అవునండి అని అన్నారు. ఒకవేళ సమావేశమైతే వాళ్ల ఇబ్బందుల గురించి మంత్రి గారితో ఏమైనా చెప్పారా?

చెప్పలేదా? ఇంతవరకు ఇటువంటి సమావేశం జరగకపోతే ఎందుకు జరగలేదో, ఎప్పుడు జరుపుతారో తెలియజేయమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, మార్గదర్శక సూత్రాలు జారీ చేశామని మంత్రి గారు సమాధానంలో చెప్పారు. ఆ మార్గదర్శక సూత్రాల కాపీలను సభకు అందించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. రెండు, అనాథ పిల్లలకు వారి తల్లిదండ్రులు ఎవరో తెలియకపోయినా, స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రుల పేర్ల గురించి, కులం గురించి ఇన్‌సిస్ట్ చేయడం చాలా సందర్భాలలో చూశాను. అందువల్ల, అనాథ పిల్లలకు ఆ రకమైన నిబంధనలు లేకుండా తొలగించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (రామాయంపేట) : అధ్యక్షా, డా. కె. నాగేశ్వర్ గారు మాట్లాడుతూ, అనాథ పిల్లలతో మంత్రి గారు సమావేశం కావడం జరిగిందా అని అడిగారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ఆర్ఫన్ స్టూడెంట్స్ హోంల నుండి కొంతమంది వచ్చి కలిసిన సందర్భంగా, వారితో మీ కోసం ప్రభుత్వం జీ.వోఎం.ఎస్.నెం. 34, 47 లను అమలులోకి తీసుకువచ్చిందని ఇప్పటికే క్లియర్‌గా చెప్పడం జరిగింది. అన్ని జిల్లా కలెక్టర్లకు, ప్రాజెక్ట్ డైరక్టర్లకు ఒక సర్క్యులర్‌ను కూడా డిపార్ట్‌మెంట్ నుండి ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా, సీడీపీవోస్ ద్వారా ధృవీకరణ పత్రం తీసుకోవాలనే విషయం వారికి తెలియకపోవడం వల్ల ఇటువంటి సమస్యలు వస్తున్నాయి. అనాథ పిల్లల కోసం అన్ని జిల్లా కలెక్టర్లకు, ప్రాజెక్టు డైరక్టర్లకు మరల సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. ముఖ్యంగా, నాన్–గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ నడుపుతున్న సంస్థలలో ఇటువంటి సమస్య వస్తుంది కాబట్టి, ఇటీవల జరిగిన ప్రాజెక్ట్ డైరక్టర్ల సమావేశంలో గైడ్‌లైన్స్‌తో కూడిన జీవోలను క్లియర్‌గా వారికి ఇవ్వడం జరిగింది. ఇనిస్టిట్యూషన్స్‌కు ఇచ్చిన ప్రొఫార్మా ప్రకారం, ఇనిస్టిట్యూషన్స్ హెడ్స్‌గ నింపి సీడీపీవోస్‌కు ఇచ్చినట్లయితే, సంబంధిత సీడీపీవో, స్థానిక ఎం.ఆర్.వో., ఎం.పి.డి.వో., ముగ్గురు కలిసి పరిశీలించి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుంది. కులం లేని వాళ్లుగా (కాస్ట్ లెస్‌గా) డిక్లేర్ చేస్తూ , వారికి ఒక అవకాశం కల్పించడం జరుగుతోంది.

ఉ.10.10

క్యాస్ట్ తెలియనటువంటి వారు ఎవరైనా వుంటే, వారిని అనాథలుగా డిక్లేర్ చేస్తూ సర్టిఫై చేయడం జరుగుతుంది. దీనివల్ల వారికి కాలేజీలలో లేదా ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ లో ఫీజు రియంబెర్సుమెంటు కానీ, స్కాలర్ షిప్స్ కానీ వచ్చే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుంది. సభ్యులు లక్ష్మణరావుగారు అడిగినట్లుగా ఈ రెండు జి.ఓ కాపీలను వారికందించడం జరుగుతుంది. దీని పైన కొంత అవగాహన రావలసిన అవసరం ఉంది. ఖచ్చితంగా దీనిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు(హైదరాబాద్ ) అధ్యక్షా, ఒక అనాథ బిడ్డ, తను అనాథ అని సర్టిఫికెట్టు కావాలంటే మంత్రి గారి సమాధానం ప్రకారంగా, సి.డి.పి.ఓ, ఎం.డి.ఓ, ఎం.ఆర్.ఓ ఈ ముగ్గురూ వెరిఫై చేసి సర్టిఫికెట్టు ఇవ్వాలా? కనీసం ఇంత ఆవేదన లేదు, ఒక్కసారి ఆలోచించండి, అనాథ బిడ్డల్ని ముగ్గురు ఆఫీసర్ల చుట్టూ తిప్పుతారా? ఇది న్యాయమా. మీరొక పరిశ్రమ పెట్టాలంటే సింగిల్ విండో పెడతారు. పారిశ్రామిక వేత్తకు కావలసిన అన్ని సర్టిఫికెట్లు ప్రభుత్వమే తెప్పించి పెడుతుంది. ఒక అనాథ బిడ్డకు సింగిల్‌విండో పెట్టలేరా.

ముగ్గురు అధికారుల చుట్టూ అనాధ బిడ్డలు తిరగాలా. ఎన్నిరోజులు తిరగాలి? ఎన్ని చెప్పులు అరగాలి? వారి పరిస్థితి ఏంటి? ఎం.పి.డి.ఓ, సి.డి.పి.ఒ, ఎం.ఆర్.ఒ లు ఎప్పుడు దొరకాలి, వీళ్ళంతా ఎప్పుడు వెరిఫై చేయాలి, ఆ ఫైలు ఎన్ని రోజులు తిరగాలి. ఒక అనాధ బిడ్డను ఇంత దారుణంగా ఇబ్బంది పెట్టడం న్యాయమా ఒకసారి ఆలోచించండి. పారిశ్రామిక వేత్తకి ఇచ్చిన సదుపాయం ఈ ప్రభుత్వం అనాధ బిడ్డలకి ఎందుకివ్వదు ?

MR. CHAIRMAN: She is telling only for the safety of Anada లేకపోతే అందరూ క్లైం చేస్తారు అని భయం.

శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ఆర్ఫన్ చిల్డ్రన్స్ ఎవరిదగ్గరికి తిరగాల్సిన అవసరం లేదు. ఏ ఎన్.జి.ఒ, లేదా ఏ ఇనిస్టిట్యూషన్‌లో అయితే వాళ్ళు వుంటున్నారో ఆ ఎన్.జి.ఒకి లేదా ఇనిస్టిట్యూషన్‌కి ఒక ప్రొఫార్మా ఇవ్వడం జరిగింది. కాండిడేట్స్ ద్వారా వాళ్ళు ఆ అప్లికేషన్‌ను నింపి సి.డి.పి.ఒ గారికి ఇచ్చినట్లయితే, సి.డి.పి.ఓ, ఎం.పి.డి.ఓ, ఎం.ఆర్.ఓలు, వారే వెళ్ళి వెరిఫై చేయడం జరుగుతుంది. వారికున్నటువంటి ఇబ్బందులను ప్రభుత్వం గమనించింది కాబట్టే సి.డి.పి.ఒకు అప్లికేషన్‌ను మాత్రమే ఇవ్వమని కోరతున్నాము. వారే వచ్చి enquiry చేసి సర్టిఫికెట్టు ఇవ్వడం జరుతుంది. గౌరవ సభ్యులు ఇది తెలుసుకోవాలని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: Janardhan Reddy Garu, please put your question.

<u>అడవుల పెంపకంలో నిర్లక్ష్యం</u>

ప్రశ్న నెం.5367.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి.

గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారూ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ. అడవుల పెంపకం కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, తగిన పర్యవేక్షణ లేని కారణంగా ఉత్తమ ఫలితాలను ఇవ్వడం లేదన్న విషయం వాస్తవమేనా;

బి. పై కారణంగా, అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన గిరిజనుల జీవన విధానం అస్తవ్యస్తంగా తయారై, వన్య ప్రాణుల సంరక్షణ విఫలమవుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

సి. అయితే, సామాజిక అడవుల పెంపకం అభివృద్ధి, వన్య ప్రాణుల సంరక్షణ కోసం చేపట్టిన పథకాలు సమర్ధవంతంగా అమలు చేయుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

**గౌరవనీయ అడవులు, పర్యావరణ శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి**

(శ్రీ శత్రుచర్ల విజయరామరాజు)

ఎ. లేదండీ.

బి. ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి. ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, అటవీశాఖామాత్యులు ప్రశ్నలకు సమాధానంగా లేదండీ, ఉత్పన్నం కాదు అంటున్నారు. మరి ఈ రోజుల్లో పత్రికల్లో వస్తున్నవి, టివిలల్లో చూపిస్తున్నారు, ప్రభుత్వము ఏదైతే ఫారెస్టు చట్టం తెస్తున్నదో దాన్నికొట్టేయడం, రోజు, రోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించలేకపోవడం మీద, అటవీ ఫలాలపై ఆధారపడుతున్న గిరిజనులు నిరాధారులవుతున్నారు అనేవి వాస్తవం కాదా? విశాఖలో ఆరు చిరుత పులులు బయటకు జనావాసాలలోకి రావడం, ప్రజలు భయాందోళనకు గురికావడం వాస్తవం కాదా? చిరుతకు మత్తుమందు ఇవ్వాలంటే అక్కడ డాక్టర్లు కూడా అందుబాటులో లేక వేరే జిల్లానుంచి తీసుకొచ్చి మత్తు ఇచ్చి చిరుతని బంధించడం జరిగింది. ఆదేవిధంగా విశాఖకు కేటాయించిన బడ్జెటు ఎంత అందుబాటులో ఉంది? అటవీప్రాంత విస్తారానికి కేటాయించిన ఖర్చు ఎంత. . .

MR. CHAIRMAN: Janardhan Reddy Garu, what is your supplementary?

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, నా సప్లిమెంటరీ ఏమీ లేదు. కోతులు, ఏనుగులు పంటపొలాలను మొత్తం ధ్వంసం చేస్తున్నాయి. మరి దీనిని అరికట్టడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బూదాటి రాధాక్రిష్ణయ్య (నెల్లూరు) : అధ్యక్షా, ఫారెస్టు డిపార్టుమెంటు వాళ్ళు బీడీ కార్మికులకు వాడేటటువంటి త్రిండూ లీఫ్‌ని గిరిజనుల ద్వారా సేకరించి ప్రతి సంవత్సరం ఆక్షన్ వేయడం జరుగుతుంది. బీడీ కార్మికులు ఈ రోజు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బీడీయొక్క సొసైటీలకు, గవర్నమెంటు యొక్క ప్రొడక్షన్‌కాస్ట్‌కు బీడీ ఆకులేమన్నా సప్లై చేసే అవకాశం ఉందా.

శ్రీ చేరుపల్లి సీతారాములు (నల్గొండ) : అధ్యక్షా, బి ప్రశ్న – పై కారణంగా, అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన గిరిజనుల జీవన విధానం అస్తవ్యస్తంగా తయారై, వన్య ప్రాణుల సంరక్షణ విఫలమవుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా ? అని వేశారు.

మిస్టర్ ఛైర్మన్ : ప్రింటు అయిన క్వశ్చన్ చదువుతున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, బి ప్రశ్నకు సమాధానంగా ఆ ప్రశ్న ఉత్పన్నం కాదంటారు. అసలు అడిగిన ప్రశ్నకి ఉత్పన్నం కాలేదని సమాధానం ఇస్తే ఎలా. అంటే రోటీన్ గా వ్రాస్తున్నట్టున్నది. కనీసం ప్రశ్నను

అధ్యయనం చేసి సమాధానం వ్రాసేటటువంటి పరిస్థితి లేదు. దయచేసి ప్రశ్నకి తగిన సమాధానం రాయడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా? ఈ విషయం చెప్పాలని మేము కోరుతున్నాము.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు (పాతపట్నం) : అధ్యక్షా, ఈ గౌరవ సభకి సవినయంగా నేను ఒకటి మనవి చేయదలచుకున్నాను. ఈ ప్రభుత్వం అటవీ సంరక్షణకి అలాగే వన్యప్రాణుల సంరక్షణకి ఇతోధికంగా చర్యలు చేపట్టింది. సీతారాములుగారడిగిన దానికి నా సమాధానం ఏమిటంటే, మనకుండేటువంటి భూభాగములో 33 శాతము అడవులు ఉండాలి. రాష్ట్రంలో ఉన్నటువంటి భూవిస్తీర్ణంలో ప్రస్తుతం 25.5 శాతము అడవులున్నాయి. ఐదు శాతము తక్కువగా ఉంది, కానీ కేవలం 25.5 శాతం అంటే ఎనిమిది శాతము తక్కువగా ఉంది. దాదాపు ఈ ఐదు సంవత్సరాల కాలంలో వివిధ స్కీముల ద్వారా 1,69,400 హెక్టార్లలో మొక్కల్ని నాటడం, అడవుల్ని పెంచడం జరిగింది. గత ఆరు సంవత్సరాలలో 13.55 కోట్ల మొక్కల్ని నాటడం జరిగింది. మూడు సంవత్సరాల తరువాత చూస్తే దాంట్లో 70 శాతము సర్వైవల్ కనిపించింది. అలాగే అడవుల్ని సవరించడానికి ఈ రాష్ట్రంలో 7,716 వనసంరక్షణ సమితులున్నాయి. ఈ వనసంరక్షణ సమితుల్లో అత్యధికంగా గిరిజనులున్నారు. ఈ అడవుల ద్వారా వచ్చేటటువంటి ఫల సాయం అమ్మడం, లేదా ఫారెస్టు ప్రొడ్యూసెస్ టింబర్, నాన్ టింబర్ వంటి వాటినుంచి వచ్చే ఆదాయం ఎంతున్నా పైసా కూడా ప్రభుత్వానికి జమచేయకుండా మొత్తం వాళ్ళకే ఇవ్వడం జరుగుతుంది. గారడి గారు వన్యమృగాలు బయటకు వస్తున్నాయని జనార్ధన్‌రెడి గారు అడిగారు. దీనివల్ల తేలిందేమిటంటే రాష్ట్రంలో వన్యమృగాల సంఖ్య ఇతోధికంగా పెరిగింది. అలాగే అడవి పందులు పంటలకు నష్టం చేస్తే, దానికి నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుంది. చిరుతల వల్ల ఆవులకు, దూడలకు ఇతరత్రా ఏ రకంగానైనా నష్టాన్ని కలిగిస్తే మూడు రోజుల్లో వారికి నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుంది. మత్తు మందు వేయడానికి డాక్టర్లు లేరని చెప్పారు. ఒక వెటర్నరీ డాక్టరు ఇది జరిగినవెంటనే చర్య తీసుకొని చిరుతని పట్టుకోవడం జరిగింది.

ఉ.10.20

నేను ఈ సభకి మనవి చేసేదేమిటంటే అడవుల్లో ఎర్రచందనం తీసేటప్పుడు అక్కడ పోలీసు ప్రొటెక్షన్ టీములు ఏర్పాటు చేయడం, ఇప్పటిదాకా 55 మొబైల్ ప్రొటక న్ టీమ్స్ పెట్టడం జరిగింది. అలాగే 300 మంది ట్రైబల్స్‌కి వన్యమృగాలను పట్టుకునేందుకు పత్యేకమైన శిక్షణ ఇచ్చి వల్‌నరబుల్ పాయింట్స్ దగ్గర పెట్టడం జరిగింది. దీనికి గానూ వారికి నెలకి రూ.4000 తో పాటూ 30 రోజులు, రోజుకి 45 రూపాయలు బేటా కూడా ఇవ్వడం జరుగుతుంది. దీనివల్ల అడవుల తాలూకు విస్తీర్ణం కూడా బాగా పెరిగింది.

మిస్టర్ ఛైర్మన్: జనార్ధన్ రెడ్డి గారనేదేమిటంటే డీఫారెస్టేషన్ వల్ల వన్య మృగాలు ఊర్లోకి వస్తున్నాయని. మీరనేది సంఖ్య పెరిగిందని.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా:

Mr Chairman: I am not allowing you, let the Minister give the reply completely. ప్రతి దానికీ అడ్డు పడితే ఎలాగండీ.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: అధ్యక్షా, సంఖ్య పెరిగింది అనేది వాస్తవం. మాదగ్గర దీనికి సరియైన లెక్కలు ఉన్నాయి. శ్రీశైలంలో ఫారెస్ట్ టైగర్ రిసార్ట్స్‌లో ఉన్న పులుల సంఖ్య పెరిగింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మంత్రిగారు పులుల సంఖ్య పెరిగిందంటున్నారు. సంఖ్య పెరిగితే గ్రామాల్లోకి రావచ్చునా. సంఖ్య పెరిగితే దానిని నియంత్రించడం కోసం తీసుకునే చర్యలేంటి ? ఈ ప్రశ్న ఒకసారి చూడాలి సార్. పభుత్వం ఏమన్నా చర్యలు తీసుకుంటుందా అని అడిగితే ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు అని సమాధానం వుంది. ప్రశ్నకి ఈ సమాధానం స్యూటబుల్‌గా ఉందా? డిపార్టుమెంటు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందా? ఇదెక్కడన్యాయం. దయచేసి అందరూ పరిశీలించండి.

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చాలా చక్కగా ఇచ్చారు. అడవుల విస్తీర్ణం బాగా పెరిగింది అంటారు, పులుల సంఖ్య పెరిగింది అంటారు. మరి తిరుపతిలో ఏది ఎక్కువైంది? కాలిదారిన వెళ్ళే భక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దానిని అరికట్టడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది. అంతేకాకుండా మంత్రిగారు వారికి నష్ట పరిహారం ఇస్తున్నామని చెపుతున్నారు. నష్టం జరిగింది పదివేలయితే రెండు వేలిస్తే ఏం సరిపోతుంది. కోతులను కూడా అరికట్ట లేకపోతే పెద్ద పులులను గానీ ఏనుగులను కానీ ఒరిస్సా నుంచి వచ్చినవాటికి ఏమి చర్యలు తీసుకుంటారు? వ్యవసాయం దొరికేదే కష్టం. పంటపొలాలు అన్నీ నాశనం అయినాక నష్టపరిహారం ఇస్తున్నాము అంటారు. మరి దీనికి ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: అధ్యక్షా, పదివేలు ఖరీదయిన దానికి రెండువేలు ఇస్తున్నారని జనార్ధన్ రెడ్డిగారు చెప్పారు. అది సరికాదు, సార్. మేము అక్కడే ఒక గ్రామ సభ ఏర్పాటుచేసి, ఆ గ్రామ సభలో గ్రామ పెద్దల్ని, మా ఆఫీసర్లని, రెవెన్యూకు సంబంధించిన ఆఫీసర్లని కూర్చోబెట్టి దానికి ధర కట్టి, ఆ ధర ప్రకారం ఇస్తున్నాము. ఇప్పటివరకు రెండు వేలు ఇచ్చిన ప్రసక్తే లేదు. మొన్న శ్రీశైలం వెళ్ళినపుడు కూడా చెక్ చేశాను. పదివేల నుండి పన్నెండు వేలు ఇస్తున్నారు. అంతేగాక లేగదూడను తింటే ఇంకా ఐదువేలు ఎక్కువ ఇస్తున్నారు. నేను ఫారెస్ట్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు స్వయంగా మిగతా ఫారెస్టు అధికారుల సహాయంతో రెండుఏనుగుల్ని పట్టుకుని బంధించాము. ఈలోగా ఒరిస్సా ప్రభుత్వం హైకోర్టులో బిల్ వేయడం వల్ల ఏనుగుల్ని ట్రాన్స్‌లొకేట్ చేయడం అవలేదు. ఏనుగులనేవి జంతువులు. వాటికి టెరిటొరీ బౌండరీలు, రాష్ట్ర సరిహద్దులు తెలియవు. అక్కడ అడవులు మైనింగ్ చేయడం వల్ల, అడవులు పోవడం వల్ల ఏనుగులు ఇక్కడకు వస్తున్నాయి. ఇక్కడ అడవుల విస్తీర్ణం పెరుగుతుంది కాబట్టి. మిగతా రాష్ట్రాల నుంచి ఏనుగులు ఇక్కడకు ఎందుకువస్తున్నాయి.

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, తిరుపతిలో కొండ పైకి నడిచి వెళ్ళే దారిలో పులులు రావడంతో ప్రజలు విపరీతమైన భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికీ కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

Mr Chairman : Maskati ji, please put your question

## హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్

ప్రశ్న నెం.5090.

సర్వ శ్రీ
ఇబ్రహిం బిన్ అబ్దుల్లా మస్కతి,బోడకుంటి వెంకటేశ్వర్లు,దాడి వీరభద్రరావు.

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారూ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ. హైదరాబాదులోని ఔటర్ రింగ్ రోడ్డు భూసేకరణ ప్రకటనను హైకోర్టు కొట్టివేసిందా ;

బి. అయితే, పరిష్కార చర్యలుగా తీసుకున్న చర్య ఏమిటి;

సి. 700 గ్రిడ్ అంతర్గత రోడ్లను ఏర్పాటు చేసి వాటి ఇరువైపుల గ్రోత్ కారిడార్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించడమయిందా ;

డి. అయితే, తదుపరి భూసేకరణ కోసం అవసరం కాగల ఎంత భూమిని కోల్పోయిన వారిని పరిరక్షించేందుకు తీసుకోదల్చిన ప్రతిపాదనలు ఏమిటి?

## గౌరవనీయ మునిసిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి
## (శ్రీ ఎం. మహీధర్ రెడ్డి)

ఎ. రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మండలం, కండ్లకోయి గ్రామం లోని 55 ఎకరాల విస్తీర్ణం మేరకు గల భూమి విషయంలో ఎల్.ఎ చట్టం లోని 4(1) విభాగం క్రింద జారీ చేసిన ప్రకటనను గౌరవ హైకోర్టు 9-9-2010 తేదీగల డబ్ల్యుపి.నెం.16378/2006 లో కొట్టివేసింది.

బి. భారత సుప్రీంకోర్టులో 31010/2010,33280/2010 నెంబర్లు గల ప్రత్యేక లీవ్ పిటీషన్ ను దాఖలు చేయడమయింది. 29-12-2010 తేదీన భారత సుప్రీంకోర్టు యధాపూర్వ స్థితి ఉత్తర్వులను జారీచేసింది.

సి. అవునండీ. హైదరాబాద్ గ్రోత్ కోరిడార్ మాస్టర్ ప్లాన్ ప్రకారం, రింగ్‌రోడ్డుకి ఇరువైపుల 1485 రోడ్లను గ్రిడ్ రోడ్లుగా ప్రకటించడమయింది.

డి. 9-7-2008 తేదీ గల మునిసిపలు పరిపాలన జి.ఒ.ఎం.ఎస్.నెం.470 లో ఆమోదించిన గ్రోత్ కారిడార్ మాస్టర్ ప్లాన్ లో ప్రకటించినట్లుగా భూ వినియోగ ప్రతిపాదనల ప్రకారం లేఔట్ లేదా భవన నిర్మాణ అనుమతి కోసం యజమాని దరఖాస్తు చేసినప్పుడు ప్రకటించిన గ్రిడ్ రోడ్లను రూపొందించవలసివున్నందున ప్రస్తుతం సేకరణ కోసం ఎట్టి భూమిని ప్రతిపాదించలేదు.

(Sri Ibrahim Bin Abdullah Masqati)

جناب ابراہیم بن عبداللہ مسقطی: عالی جناب چیر مین صاحب! یہ آوٹر رنگ روڈ کا جو ماسٹر پلان ہے وہ تلگودیشم کے دور میں شروع ہوا تھا اور اس کا مکمل نقشہ بھی تیار کیا گیا تھا جس کو کانگریس پارٹی نے ہو بہو قبول کیا تھا۔ کانگریس نے اقتدار پر آنے کے بعد جب روڈ بنانا شروع کیا تب انہوں نے اسی پلان میں مکمل تبدیلی کی تا کہ ان کے قائدین بشمول وزراء ارکان آسمبلی، ارکان پارلمنٹ اور منسٹرس کی جائیدادیں کو فائدہ ہو، جس کے لئے انہوں نے پانچ مرتبہ نوٹیفیکشن جاری کیا اس روڈ پلان کو بدلتے ہوئے۔ آخر اس پلان کو تبدیل کرنے کی ضرورت کیوں پڑی؟ اور جب وہ اس مسئلہ کو ہائیکورٹ لے گئے تو ہائیکورٹ نے ان تمام نوٹیفیکشن کو کالعدم کردیا اور ہائیکورٹ میں کوئی نوٹیفیکشن باقی نہیں رہا۔ پھر ان لوگوں نے نیا نوٹیفیکشن راتو رات جاری کیا چوروں کی طرح اور قبضہ کرلیا جس کے نتیجہ میں غریب اور عام آدمی کا بھاری نقصان ہوا اور ان لوگوں کے مکانات پورے طور پر منہدم کردئے گئے۔ اور میں یہ بھی پوچھنا چاہتا ہوں کہ زمین کا نقشہ جو شمس آباد کی حد تک 18 اور 9 کے اوپر شروع ہونے کا تھا بجائے اس کہ اس پلان کو تبدیل کرکے اس کو پچھلے سے تقریباً ایک میل سے زائد پر کیوں شروع کرے؟ آخر شروع کرنے کی وجہ کیا تھی؟ اس پلان کو تبدیل کرکے کس کو فائدہ پہنچانا چارہے تھے؟ اس کے اندر کن غریبوں کی جائیدادیں گئی؟ اور کون سے ارکان آسمبلی، ارکان پارلمنٹ اور منسٹرس کی زمین گئی اس کے اندر؟ جن کی اراضیات تھی ان کو معاوضہ دیا گیا یا نہیں دیا گیا؟

اگر منسٹر صاحب کو اردو میں سمجھ میں نہیں آرہا ہے تو ہم کیا کریں جب یہ تلگو میں بات کرتے ہیں تو ان کی بات ہمارے سمجھ میں تو آرہی ہے، چیر مین صاحب سمجھ رہے ہیں یہ کافی ہے۔ اچھا ایک چیز صاحب اس کے اند جن غریب لوگوں کی جائیدادیں گئی ان کو معاوضہ کے طور پر پیسے دئے گئے یا زمین کے بدلے زمین دی گئی، یہ بھی میں پوچھنا چاہتا ہوں۔

ఉ. 10.30

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి (కందుకూరు ) : అధ్యక్షా, వాస్తవంగా ఈ రింగ్ రోడ్డును 2001లో ఎలైన్‌మెంట్ కమిటీ ఫైనలైజ్ చేసింది. మొట్టమొదట దీన్ని 162 కిలోమీటర్లకు ప్రతిపాదించడం జరిగింది. వాస్తవంగా మనం పూర్తి చేసే దశకు వచ్చే సరికి ఇది 158 కిలోమీటర్లు మాత్రమే టోటల్ లెంగ్త్ సరిపోతున్నది. ఎవరి స్వప్రయోజనాల కోసమో దీంట్లో ఎలైన్‌మెంట్ మార్పు చేయబడలేదు. మనం గతంలో ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదన తయారు చేసినప్పుడు ఎక్కడైనా లేక్‌లు గానీ, ఫారెస్ట్ గానీ ఇలాంటి ఇబ్బంది వచ్చినప్పుడు ఆ కుంటలను, చెరువులను రక్షించే విధంగా ఈ ఫారెస్ట్ భూముల్లోకి అనుమతులు లేకుండా...... అనుమతి కోసం సమయం వృధా అవుతుంది కాబట్టి దాన్ని తదనుగుణంగా మార్పు చేయడం జరిగింది. ఈ మార్పు వల్ల మరి కొంత రోడ్డు విస్తీర్ణం తగ్గిందే గానీ రోడ్డు యొక్క విస్తీర్ణం ఎక్కడా పెరగలేదు.

రెండవ విషయం కాంపెన్సేషన్ క్రింద ఎంత భూమి ఇచ్చారని సభ్యులు అడిగారు. దీనికి సంబంధించి ఇప్పటి వరకూ 1,08,100 Sq.Yards భూమిని కాంపెన్సేషన్ క్రింద ఇవ్వడం జరిగింది. దీంట్లో ఎంఎల్ఏలు, ఎంపీలు చెప్పినట్లుగా మార్పు చేశారని చెప్పారు. కానీ అలాంటిదేమీ మా దృష్టికి రాలేదు. అలాంటి కార్యక్రమం కూడా ఈ ఔటర్ రింగు రోడ్డులో ఎక్కడా చోటు చేసుకోలేదు.

(Sri Ibrahim Bin Abdullah Masqati)

جناب ابراہیم بن عبداللہ مسقطی: ایک منٹ صاحب جوابھی ہمارے منسٹر صاحب نے کہا کہ کیس جو عدالت میں تھا ان کے خلاف آیا اور عدالت ان پر پھٹکار کری کہ تم کاشت کاروں کو اور جنگلات کو بچانے کے بجائے land grabbers اور builders کے فائدہ کے لئے یہ کام کرے اور دوسری چیز منسٹر صاحب نے کہا کہ یہ زمینات نہیں دیئے، اس معاملہ کے تمام جی۔اوز۔ کی کاپی میرے پاس موجود ہیں، آپ کتنے جی۔اوز۔ نکالے اور کن کن کو دئیں اور کتنے کتنے زمینات دئیں یہ تمام تفصیلات موجود ہے۔ جی۔او۔نمبر 269 یہ جاری کرے 30-6-2010 کو۔ 3 ایکڑ 22 کونٹے زمین کیسا دیتے صاحب؟ ایک غریب آدمی کی زمین لیکر آپ اس کو نہیں دئے اور 3 ایکڑ لے کر اور دس دس ایکڑ لے کر سب کو دے دئے کیوں کہ یہ منسٹر ہے، ارکان اسمبلی اور ارکان پارلمنٹ ہے، غریب آدمی کو پیسے دے دئے اور زمین نہیں دئے یہ کوئی طریقہ نہیں ہے حکومت کا جو چاہے کھالو، آخر ہے کیا۔

శ్రీ బి.వెంకటేశ్వర్లు (హైదరాబాద్) : అధ్యక్షా, మన సీనియర్ సభ్యులు మస్కతి గారు చాలా వివరంగా ప్రశ్న అడిగారు. కానీ మంత్రి గారు సూటిగా సరియైన సమాధానం ఇవ్వలేదు.

మిస్టర్ ఛైర్మన్ : మీ కామెంట్ వద్దు నేరుగా సప్లిమెంటరీ అడగండి.

శ్రీ బి.వెంకటేశ్వర్లు : అధ్యక్షా, మస్కతి గారు ఉర్దూలో మాట్లాడారు. మంత్రి గారికి అర్థమైందా, కాలేదా అనే ప్రస్తావన కూడా వచ్చింది కాబట్టి చెబుతున్నాను. వారు చాలా ముఖ్యమైన అంశాలు లేవనెత్తడం జరిగింది. దానికి మంత్రి గారి నుంచి సమాధానం రాలేదు. ప్రధానంగా పాము ఎట్లా వంకలు తిరుగుతుందో అట్లా ఔటర్ రింగ్ రోడ్డును వేయడం జరిగింది. ఇష్టానుసారంగా ప్రభుత్వానికి దగ్గర మనుషులు ఎవరైతే ఉన్నారో వాళ్ల ల్యాండ్స్ పోకుండా పేదల ల్యాండ్స్ ఎక్కడైతే ఉంటాయో అవి తీసుకోవాలనే ఉద్దేశంతో లైన్‌ను ఎవరికిష్టమొచ్చినట్లుగా వాళ్లు ఎన్నో దఫాలుగా ఆ ఔటర్ రింగు రోడ్డును మార్చడం జరిగింది. ప్రభుత్వంలో ఉన్న తమరు అనుమతిస్తే, ఎవరెవరికి లాభం చేకూర్చే విధంగా ఈ ఔటర్ రింగు రోడ్డును ఇచ్చారో చెబుతాను. ఎడ్యుకేషనల్ సొసైటీలకు గానీ, అధికార పార్టీ ఎంపీలకు గానీ, ఎంఎల్ఏలకు గానీ వాళ్ల యొక్క ల్యాండ్స్ రక్షించేలా ఈ ప్రభుత్వం వ్యవ హరించింది తప్ప పద్ధతి ప్రకారం ఔటర్ రింగు రోడ్డును ఏ ఉద్దేశ్యంతో వేయదలచుకున్నామో ఆ ఉద్దేశ్యంతో వెళ్లకుండా పాము వంకలు తిరిగినటుగ్లా ఈ ఔటర్ రింగు రోడ్డు వంకలు తిరగడం జరిగింది. అక్కడ మట్టిని పేదవాళ్ల భూముల్లో తీస్తున్నారు. అక్కడ మట్టి తీయడం వలన బావుల్లాగా, కుంటల్లాగా తయారైంది. వాటిని ఎట్లా పూడుస్తారు? ఏ రకంగా రైతులకు న్యాయం చేస్తారో చెప్పాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, 55 ఎకరాలకు సంబంధించి హైకోర్టులో ఇంటీరియమ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. హైకోర్టు ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొట్టివేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కానీ దీని మీద ప్రభుత్వం స్పందించి సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్‌ను దాఖలు చేసింది. దాని మీద మాకు ఇంటీరియమ్ ఆర్డర్స్ రావడం జరిగింది. ఇంకా ఫైనలైజేషన్ కొరకు ఫైనల్ ఆర్డర్స్ రావలసి ఉంది. ఇది హైకోర్టులో పెండింగులో ఉంది కాబట్టి దీని మీద ఇప్పుడు ఇంత కన్నా ఎక్కువ చర్చించడం కరెక్ట్ కాదు. రెండవ విషయం ఈ రాష్ట్రంలో నాకు తెలిసినంత వరకు ఏ రోడ్డైనా నేరుగా ఉందా? ఎవరైనా చెప్పమనం డి. ఎలైన్‌మెంట్ చేసేటప్పుడు

అక్కడక్కడా ఫారెస్ట్ భూములు కానివ్వండి లేదా హ్యాబిటేషన్స్ ఏమన్నా ఉన్నా గానీ, లేక్స్ ఏమన్నా ఉన్నా వీటన్నింటిని తప్పించి రోడ్డును ముందుకు తీసుకు వెళ్లవలసిన అవసరం ఉంది. తదనుగుణంగా చేసిన ఏర్పాట్లే గానీ ఎక్కడా ఎవరి స్వార్థం కోసం చేయలేదు. ఇప్పుడే మిత్రులు దానం నాగేందర్ గారు వారిది కూడా 27 ఎకరాలు పోయిందని చెబుతున్నారు. ఇంక దీంట్లో ఎవర్నో రక్షించడానికి, ఎవరికో మేలు చేయడానికి చేసే కార్యక్రమం లేదు. హ్యాబిటేషన్స్‌ను తప్పించడానికి వాటిని డెమాలిష్ చేస్తే మరింత ఎక్కువ మందికి నష్టం జరుగుతుందనే ఉద్దేశంతో వాటిని తప్పించడం జరిగింది. అంతేగానీ ఇక్కడ ఎలాంటి పొరపాట్లు జరగలేధు. 162 కిలోమీటర్లు అనుకుంటే 158 కిలోమీటర్లకు తగ్గింది. ఎవరి కోసమో చేస్తే ఇంకా రోడ్డు విస్తీర్ణం పెరిగి ఉండేది. దయచేసి ఈ విషయాన్ని సభ్యులు గమనించవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, అక్కడ చాలా మంది ప్రాణాలు కోల్పోయారు దీని మీద మేము లెటర్ కూడా పెట్టాము. కొంచెం మాట్లడనీయండి.

MR.CHAIRMAN : No discussion.

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి : లేకపోతే ఒక కమిటీ వేయమనండి. అప్పుడు చర్చ అక్కర లేదు. అధ్యక్షా, ట్యాంక్‌బండ్ మీద bottleneck లాగా ఉంది. దాన్ని ఎందుకు వెడల్పు చేయలేక పోయారు. రోడ్ నెం. 2 లో ఉన్న మసీదు అడ్డం వచ్చిందని వెడల్పు చేయలేక పోయారు. ఎందుకు వెడల్పు చేయలేక పోయారు? ఈరోజు ఎన్ని అవకతవకలు జరుగుతున్నాయి? మీరు ఒకసారి కమిటీ వేయండి. రోడ్డు విస్తరణ చూడండి. ఆఫీసర్లు ఏ విధంగా చేశారో నేను మీకు పేర్లతో సహా చెబుతాను. ఇది వాస్తవం. చాలా మంది పేద రైతులు బాధపడుతున్నారు. ఎలైన్‌మెంటు ముందు ఒకచోట ఇచ్చి రెకమెండేషన్‌తో కాలేజీల కోసమో లేకపోతే భవనాల కోసమో ఎలైన్‌మెంటు మార్చారు.

MR.CHAIRMAN : I am not allowing you.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోడ్డు చాలా వరకు పూర్తి కావచ్చింది. ఇంకా ఒక ఫేజు మాత్రమే మిగిలి ఉంది. రెండవ విషయం ఇక్కడ ఫారెస్టు భూములంటూ..... విషయం మీ దృష్టికి కూడా వచ్చింది. ఎక్కడైతే ఎలైన్‌మెంటు మార్చామో అక్కడ రోడ్డు స్ట్రైట్ అయింది. ఎక్కడా కూడా దీంట్లో దాపరికం లేదు, రహస్యమేమీ లేదు. ఇక్కడ చెప్పేవన్నీ ఊహాజనితాలే. ఔటర్ రింగు రోడ్డు కూడా దాదాపు 65 శాతం పూర్తి చేశాం. ఈరోజు దీని మీద ఏదో ఉందని మాట్లాడటం వాస్తవం కాదు. ఇది కేవలం ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకుని దుమ్మెత్తి పోసే కార్యక్రమం తప్ప వాళ్లు చెప్పే దానికి విభిన్నంగా వాస్తవం ఉంది.

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు తమ స్థానాల్లో నిలబడి "హౌస్ కమిటీ వేయాలి" అని కోరసాగారు)

(అంతరాయం)

శ్రీ బొమ్మిడి నారాయణరావు ( పశ్చిమ గోదావరి ) : అధ్యక్షా, చివరగా ఈ ఒక్క హౌస్ కమిటీ వేయండి.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం ) : సార్, రింగు రోడ్డు క్రింద మొత్తం ఎంత ల్యాండ్ ఎక్వైర్ చేశారు? ఎంత ల్యాండ్‌కు క్యాష్ రూపంలో కాంపెన్సేషన్ చెల్లించారు? ఎన్ని ఎకరాల ల్యాండుకు బదులుగా మరొక చోట ఎన్ని ఎకరాల ల్యాండ్ ఇచ్చారు? రెండవ విషయం గత 8 నెలల సమయంలో 4(1) నోటీసులు అయిదు, 6 నోటీసులు 5, రివైజ్డు నోటీసులు 5 ఇవ్వడం వల్ల హైకోర్టు వారు మొత్తం అయిదు నోటిఫికేషన్లను రద్దు చేసిన విషయం వాస్తవమేనా? ప్రభుత్వం హైకోర్టులో ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలి. ఇందులో హుడా మాజీ సెక్రటరీ, ఆయన తాలూకు వెంకట్రామిరెడ్డి అనే పేరు కూడా హైకోర్టులో మెన్షన్ చేశారు. ఆయన తాలూకు బంధువులకు ఫేవర్ చేయడం కోసం ఎలైన్‌మెంట్స్‌ని ఇష్టానుసారంగా మార్పు చేయడం జరిగిందని చాలా స్పష్టంగా హైకోర్టు వారు ఉత్తర్వులు జారీ చేశారు.

ఉ. 10.40

ప్రభుత్వంలో ఉన్నటువంటి కొంతమంది అధికారులు ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఇర్రెగ్యులర్ అలైన్‌మెంట్ మార్పులు చేయడం జరిగింది. హైకోర్టు ఖచ్చితంగా దీనిని మిస్ యూజ్ చేశారనప్పుడు దీనిమీద ఎటువంటి చర్యలు తీసుకున్నారు? కనీసం డిపార్ట్‌మెంటల్ ఎన్‌క్వైరీ అయినా వేయాలి కదా! ఎన్‌క్వైరీ వేసి వీరి తాలూకు రెస్పాన్సిబులిటీ ఎంత ఉన్నదో తెలుసుకోవాలి కదా. సార్ అసలు హైకోర్టు వారు ఏమన్నారంటే – హుడా మాజీ ఛైర్మన్, ఏపిఐఐసి మాజీ ఛైర్మన్, మాజీ కేంద్ర మంత్రి శ్రీ టి. సుబ్బిరామిరెడ్డి మున్నగువారి పేర్లు చెప్పి వీరందరి తాలుకు ఇంట్రెస్ట్‌ను కాపాడడం కోసం ఇవన్నీ చేశారని చెప్పడం జరిగింది. మరి ప్రభుత్వం దీనిమీద తీసుకున్న చర్యలేమిటి? సుప్రీంకోర్టు స్టేటస్‌కో ఇచ్చింది కదా అని ఊరుకోలేము కదండీ.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, పార్కులు, లేక్స్, ఫారెస్ట్ ల్యాండ్స్ లేని చోట రోడ్లను గొప్పవాళ్ల స్థలాలు ఉన్నచోట్ల అడ్డదిడ్డంగా తిప్పి, పేదవాళ్లు ఉన్నచోట నిలువుగా తీసుకువెళ్లే పరిస్థితి వచ్చింది. ఈ విధంగా చాలావరకూ అన్యాయం జరిగింది. దయచేసి ఎన్‌క్వైరీ చేయిస్తారా? అని ప్రభుత్వాన్ని తమ ద్వారా అడుగుతున్నాను. 1485 గ్రిడ్ రోడ్లను ఫాం చేయాలని ప్రపోజల్ పెట్టడం జరిగింది. అవసరమైనప్పుడు అంటే మరో పదేళ్లకు భూమి దొరుకుతుందా? మాస్టర్ ప్లాన్, గ్రిడ్ రోడ్ ప్లాన్ వచ్చిన తరువాత ఎంత స్థలం కావాలో ప్రపోజల్ సబ్‌మిట్ చేయాలి కదా? భవిష్యత్తులో గ్రిడ్ రోడ్లు ఏ విధంగా వస్తాయి? దానికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకున్నారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, దీనిని నేను ఇంతకుముందే సభ దృష్టికి తీసుకువచ్చాను. హైకోర్టు వారు ఇచ్చిన జడ్జిమెంట్ విషయమై ఆక్షేపణీయంగా ఉన్నదని సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం, తద్వారా స్టేటస్ కో మంజూరు చేయడం జరిగింది. స్టేటస్‌కో ఇచ్చిన తరువాత దీనిపై ప్రభుత్వం తరఫున అడ్వకేట్లను కూడా అపాయింట్ చెయ్యడం జరిగింది. ఫైనల్ ఔట్‌కం వచ్చిన తరువాత దీనిని సభలో చర్చించడం సమంజసంగా ఉంటుంది. రెండవది, సభ్యులు గ్రిడ్ రోడ్లగురించి అడిగారు. మెయిన్ రింగ్ రోడ్డుకు అనుసంధానించబడే గ్రిడ్ రోడ్లకు సంబంధించి 347 ఓపెనింగ్స్‌ను గుర్తించి, చూపించడం జరుగుతోంది. అందుకు సంబంధించి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. భవిష్యత్తులో సంబంధిత పార్టుకు జాయినింగ్ చేయడం విషయమై మార్కింగ్ కూడా చేయడం మొదలుపెట్టడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇకపోతే, భూ సేకరణ విషయమై ప్రభుత్వ భూమి అయితేనేమి, పట్టా భూమి అయితేనేమి, అటవీ భూములకు సంబంధించి మొత్తం 6115 ఎకరాలు నోటిఫై చేయడం జరిగింది. ఇందులో అటవీ భూమి, ప్రభుత్వ భూమి కాకుండా 5181 ఎకరాలకు అవార్డు పాసయింది. ఇందులో 4510 ఎకరాలకు గాను నష్టపరిహారం చెల్లించబడింది. రూ.673కోట్ల రూపాయలు నగదు రూపంలో చెల్లించబడింది. ఇకపోతే 9,53,504 చదరపు గజాల భూమిని నష్టపరిహారంగా ఇవ్వడమైనది. ఇంకా చెల్లించవలసిన నష్టపరిహారం 1284 ఎకరాల స్థలంగా గుర్తించబడింది. ఇది ప్రాసెస్‌లో ఉన్నది. తరువాత ఫేజ్ కింద పూర్తి వివరాలు, సేకరణ జరిగిన తరువాత తెలుస్తాయని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులనుండి అంతరాయం)

MR. CHAIRMAN: No discussions...

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఎస్ఎల్‌పి లాండ్ అక్విజిషన్ మీద పెండింగ్ ఉంది. సంబంధిత ప్రభుత్వ అధికారులమీద చర్య తీసుకోవడానికి ఇదేమీ అడ్డురాదు. మొత్తం ల్యాండ్ ఏదైతే తీసుకున్నారో దానికి సంబంధించి కొంతమందికి మాత్రమే కాంపన్సేషన్ ఇవ్వడం జరిగింది. మిగిలిన కొంతమందికి ల్యాండ్ ఇవ్వకుండా క్యాష్ ఇవ్వడం జరిగింది. సిబిఐ ఎన్‌క్వైరీ వేశారు. ఇన్‌టెరిమ్ రిపోర్టు వచ్చిందా? దాని తాలూకు వివరాలు మంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. మహీధర రెడ్డి : దీనికి సంబంధించి హైకోర్టువారు ఇచ్చిన తీర్పును అంగీకరించకనే మేము ఎస్ఎల్‌పి పెట్టడం జరిగింది. దాని గురించి ఫైనల్ తీర్పు రాకుండా ఇప్పుడు సభలో మాట్లాడడం సమంజసం కాదు. కాంపన్సేషన్ విషయంలో ప్లాట్లు అడిగినవారికి మాత్రమే ల్యాండ్ అవైలబులిటీ లేని చోట ప్లాట్లు ఇవ్వడం జరిగింది. మిగతావారికి అవైలబులిటీని బట్టి లాండ్, నగదు రూపంలో ఇవ్వడం జరిగింది. ఇది జరిగిన వాస్తవం. సభ్యులు అడిగిన సిబిఐ గురించి ప్రస్తుతం నా వద్ద సమాచారం లేదు. నేను గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారికి అందుకు సంబంధించిన సమాచారాన్ని డిపార్ట్‌మెంట్ పరంగా పంపించడం జరుగుతుంది.

(అంతరాయం)

MR. CHAIRMAN : This is a question hour..... I am not allowing sir. You have gone for discussion.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, గ్రిడ్ రోడ్లకు సంబంధించి నాలుగు హెక్టార్లు ఉంటే తప్ప పర్మిషన్ ఇవ్వడం లేదు. ఒక ఎకరం ఉన్నవారు ఏమైపోవాలి? అంటే ఎకరం ఉన్నవాడు తప్పనిసరిగా కాపిటలిస్ట్‌కు అమ్ముకోవలసిన పరిస్థితి ఉంది. ఇంత పెద్ద కుంభకోణం తయారవడానికి వీలులేదు. దీనిమీద ప్రభుత్వం సమాధానం సరిగ్గా చెప్పలేదు. ఇందులో పెద్దలను కాపాడడం కోసం ఈ రాష్ట్రప్రభుత్వం ల్యాండ్ అక్విజిషన్ విషయంలో అనేక అవకతవకలకు పాల్పడింది. ఇది హైకోర్టులో నిర్ధారణ కావడం జరిగింది. భవిష్యత్తులో గ్రిడ్ రోడ్ల పేరుతో కొన్ని జీవోలు ఇష్యూ చేసి ప్రివెంట్ చేయాలని చూస్తున్నారు. చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలకు నేలరాచే ప్రయత్నం చేస్తున్నారు. ఆ జీవోని రద్దు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఇందులో జరిగిన అవినీతి, అక్రమాలకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

ఉ. 10.50

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య ధోరణికి సమాధానం చెప్పి, నిజమైన నిజాయితీని ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఋజువు చేసుకోవడానికి మంత్రిగారు ఇష్టపడడం లేదు, అందుకని మేము వాకౌట్ చేస్తున్నాము.

(సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇందుకు నిరసనగా నేను కూడా వాకౌట్ చేస్తున్నాను.

(సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఈ ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి పలుదఫాలుగా గత అసెంబ్లీ సమావేశాలలో సుదీర్ఘంగా చర్చించడం కూడా అందరికీ తెలిసిన విషయమే. ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని తీసుకువచ్చి, ఆ అంశంలో వారికి సంబంధించిన ఏ రకమైన ఆధారాలు లేకపోవడం, వాకౌట్ చేయడం ఆనవాయితీగా మార్చుకోవడం జరిగింది. ఒక విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను, ఇటీవల ఢిల్లీలో ఎన్.డి.సి. మీటింగ్ జరిగింది. అందులో ఒరిస్సా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు ఈ ఔటర్ రింగ్‌రోడ్డుకు సంబంధించి, బహుశా నా సర్వీసులో, నా రాజకీయ చరిత్రలో ఎక్కడా చూడలేదు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని, ఇంత పకడ్బందీగా, డెవలప్ చేసిన కార్యక్రమం ఇది, మీ రాష్ట్రప్రభుత్వానికి నేను సంపూర్ణంగా హర్షం వ్యక్తం చేస్తూ, నా మద్దతును తెలియజేస్తున్నాను అని అన్నారు. మా ప్రభుత్వాన్ని కూడా మేము ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని అడుగుతున్నామని ఆయన చెప్పడం జరిగింది. ఆయన ఏమీ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదు, కానీ అభివృద్ధి అనేది ముందస్తు చూపుతోటి, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేస్తూ ఉంటే అడ్డుతగులుతున్నారు. అరుగుల మీద రోడ్డు వేయడం, లేకపోతే నీటి కుంటల మీద రోడ్లు వేయడమనేది, రోడ్డు కొద్దిగా వంపు వచ్చిందని... అధ్యక్షా, ఇవన్నీ కోర్టువారు ఇచ్చిన ఆదేశాలు, ఒకసారి వారిని చూడమనండి. కానీ, ఇక్కడ కొన్ని పేర్లు ఉదహరించి, దీన్నేదో ప్రభుత్వం వీళ్ళ కోసం పనిచేసింది అంటే ఎలా? ఇందులో దానం నాగేందర్ గారిది పోయిందని మేము చెప్పాము, కానీ దాని గురించి ఏమీ మాట్లాడలేదు. అంటే, అక్కడ ఎవరివైనా కొన్ని భూములు కలిసి ఉండవచ్చు. ఈ అలైన్‌మెంట్ జరిగేటప్పుడు యాధృచ్ఛికంగా జరిగి ఉండవచ్చు కానీ, దీనిని మసి పూసి మారేడుకాయ చేసే విధానానికి ఎన్ని రకాలుగా ప్రయత్నించినా, తిరిగి ఆ దుమ్ము వారిమీదనే పడుతుందనే విషయాన్ని, ప్రజలు దీనిని పూర్తిగా విశ్వసించడం లేదు, ఇప్పటికే విశ్వసనీయత కోల్పోయారు, ఇకనైనా యదార్థాలు మాట్లాడాలని చెప్పి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఆధారాలు లేవన్నప్పుడు ఒక సభాకమిటీని వేయడంలో అభ్యంతరం ఏమిటి?

MR.CHAIRMAN: I want Next Question.

## వలస కార్మికుల పేర్లను సామాజిక భద్రత  పింఛనుల జాబితా నుండి తొలగింపు

ప్రశ్న నెం. 5063 (74)

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఇందిరా క్రాంతి పథం, పింఛన్ల శాఖ మంత్రిగారు దయజేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) లక్షలాది వలస కార్మికుల పేర్లను సామాజిక భద్రతా పింఛన్ల జాబితాల నుండి తొలగిస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) ప్రస్తుత నియమాల వల్ల వలస కార్మికుల కుటుంబాలు పింఛన్లు పొందలేకపోతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా ;

ఇ) అయితే, ఈ మేరకు నియమాలను సవరించేందుకు ఏదేని ప్రతిపాదన వుందా ;

ఈ) 2010, డిసెంబరు నెలలో రెండు లక్షల మంది పింఛనుదార్లకు పింఛను చెల్లించని విషయం కూడా వాస్తవమేనా?

గౌరవనీయులైన ఐకెపి, పింఛన్లు, ఎస్‌హెచ్‌జిలు, డబ్ల్యుడి, సిడబ్ల్యు, డిడబ్ల్యు, జెడబ్ల్యు శాఖ మంత్రి (శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి)

అ) లేదండీ.  వలస కార్మికుల పేర్లను ఎస్ఎస్‌పి జాబితా నుండి తొలగించడం లేదు.

ఆ) వలస కార్మికుల కుటుంబాలు పింఛను పొందడానికి వీలుకల్పించేందుకు గానూ, తాత్కాలిక వలస కార్మికుల విషయంలో పింఛను బకాయిలను చెల్లించడం కోసం ప్రభుత్వం 1-04-2010 తేదీగల పిఆర్ & ఆర్‌డి (ఆర్‌డి. II ) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.125లో స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది.  పై మార్గదర్శకాల ప్రకారం, తాత్కాలిక వలస కార్మికులకు 3 నెలల బకాయిలతోపాటూ పింఛను చెల్లించడమయింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) 2010, డిసెంబరు 1వ తేదీ పింఛనును 1,99,626మంది పింఛనుదారులకు పంపిణీ చేయడానికి వీలు కాలేదు.  వీరిలో 1,67,199 మంది తాత్కాలిక వలస కార్మికులు.  32,427 మంది మరణించిన లేదా శాశ్వత వలస కార్మికులు.  డిశంబరు 1వ తేదీ, 2010 వరకు ఉన్న 1,67,199మంది తాత్కాలిక వలస కార్మికులలో 1,22,182 మంది పింఛనుదారులకు 2011-జనవరి, 2011-ఫిబ్రవరిలో బకాయిలతో పంపిణీ చేయడమయింది.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు (నామినేటెడ్ ) ః అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు లేదండీ అని సమాధానమిచ్చారు. ఇది చాలా మోస్ట్ ఇంపార్టెంట్ ఈవెంట్ సార్. ప్రభుత్వానికి ఒక మంచి పేరు తీసుకురావడానికి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఒక కార్యక్రమం ఇది. ఈ కార్యక్రమాన్ని నామరూపాలు లేకుండా చేసే ఒక విధానం integrated removal అనే పేరుతో జరుగుతున్నది. ఒక వ్యక్తి కూలి పనికి వెడితే, ఒక ఆఫీసరు మధ్యాహ్నం పూట అక్కడకు వచ్చి, అతను వలస వెళ్ళిపోయాడని వ్రాసేశారు. ఈ విధంగా సుమారు రెండు లక్షల మంది వరకూ వలస వెళ్ళిపోయినట్లుగా, ఈ పెన్షన్ మొత్తం కుదించబడింది. నేను అడిగిన నాలుగు ప్రశ్నలలో మంత్రిగారు ఒక్క నాలుగవ ప్రశ్నకు మాత్రం statistics to match the equation for the purpose of the question అని లెక్కలు మాత్రం చాలా స్పష్టంగా చెప్పారు. ఈ లెక్కల్లో నేను ఒక దానిని మీ ద్వారా తీసుకువస్తున్నాను. ఇందులో ఇంగ్లీషు వర్షన్ వేరుగా, తెలుగు వర్షన్ కూడా వేరుగా ఉంది. It is not matching with the translation perfectly. మేడం గారు ఇంగ్లీషులో చదివినట్లయితే కరక్టుగా ఉంటుంది. But she has been answered in telugu. నేను కూడా తెలుగులోనే మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 2010 డిశంబర్ 1వ తేదీ నాడు సుమారు రెండు లక్షల వరకూ ఉంటే, దానిని సుమారుగా 1,99,626 మంది పింఛనుదార్లకు పంపిణీ చేయడానికి వీలు కాలేదని వ్రాశారు. అంటే, రెండులక్షల మందికి పెన్షన్ ఇవ్వడానికి వీలుకాకుండా ఈ ప్రభుత్వం ఉంటుందా? ఒకవేళ ఆయా ప్రాంతాలలో అది మండలమైనా, జిల్లా అయినా, ఏ ప్రాంతం అయినా వీరికి పెన్షన్ ఇవ్వకుండా, మైగ్రేట్ అయిపోయినట్లుగా వ్రాసి, మళ్లా దానిని మేము ప్రశ్నిస్తే, మూడు నెలల తరువాత తిరిగి పెన్షన్ చెల్లిస్తే ఎలా? అంటే, ఈ మూడు నెలలు వాళ్లు పెన్షన్ లేకుండా పస్తులు ఉండాలా? పెన్షన్‌ను మనం ఏ వయసులో ఉన్న వారికి ఇస్తాము, వారు ఏ విధంగా మైగ్రేట్ అవుతారు? అసలు దీనిని అధికారులు ఏ విధంగా చేస్తున్నారు, వీళ్ళందరూ మైగ్రేట్ అయిపోయారని, మళ్ళా వచ్చారు అంటున్నారు, వీళ్లు అసలు మైగ్రేట్ అవలేదు. ఎందుకంటే, పిల్లలు చూడకుండా పల్లెటూర్లలో ఇళ్లను కనిపెట్టుకుని ఉండి, ప్రభుత్వం ఇచ్చే రూ.500లు, రూ.200తో బ్రతికే వాళ్లు, వీళ్ళందరూ ఏ విధంగా మైగ్రేట్ అయిపోతారు, ఎలా మాయమవుతారు. దయచేసి మంత్రిగారు ఈ విషయాలకు సంబంధించి సమాధానం చెపుతారని మీ ద్వారా ఆశిస్తున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి ః అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సంబంధించి లేదండీ అని సమాధానం చెప్పడం వాస్తవం. అంటే, ఇందులో ఇమీడియెట్‌గా వాళ్ళను తొలగించడం లేదు. మూడు నెలలు రెగ్యులర్‌గా వారు పెన్షన్ తీసుకోకపోయినట్లయితే, మూడు నెలల తరువాత వారి పేర్లను గ్రామ సభలు నిర్వహించి, అదేవిధంగా ఐసిఎఫ్ఎస్ సర్వే ప్రకారంగా రెండు లక్షల మంది కాదు, కేవలం 12,749 మంది మాత్రం ....

శ్రీ జూపూడి ప్రభాకరరావు ః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన అంకెలలో 1,99,000... అధ్యక్షా, ఇక్కడ ఒక కుట్ర... రకరకాలుగా సర్వే జరిపి... గ్రామాలలో అనేక గ్రూపులు ఉంటాయి... గ్రామాలలో పేదలకు ఇచ్చేదానికి లింకులు పెట్టి, రకరకాలుగా చేస్తున్నారు. ప్రభుత్వం పార్టీలకు, గ్రూపులకు అతీతంగా శాచ్యురేషన్ పద్ధతిలో మన ప్రభుత్వం తీసుకున్నటువంటి...

MR. CHAIRMAN : You want your version on record not Minister's version.

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, ఐసిఎఫ్ఎస్ సర్వే ప్రకారంగా 12,794 మందిని మాత్రమే రిజెక్టు చేయడం జరిగింది. వాళ్లు గ్రామాలలో లేకపోవడం వలన గ్రామ సభలు నిర్వహించి, వారిని తొలగించడం జరిగింది. వారికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగింది. ఒక వేళ మూడు నెలల లోపు గానీ, తరువాత గానీ, వాళ్లు ఊర్లలో లేకుండా, లేకపోతే ప్రక్క గ్రామాలకు వెళ్ళినప్పుడు, లేక ఇతర చోట్లకు వెళ్ళిన వారికి మళ్ళీ ఆర్‌డిఓ దగ్గర అప్పీలు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగింది.

(శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి వైపు నుంచి అంతరాయం)

MR. CHAIRMAN : I am not allowing anybody. I am very strict you do not take advantage of my liberty.

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి : అయితే, ఈ రోజు 1,97,000 మందికి డిశంబరులో పంపిణీ చేయడం జరగలేదని చెప్పడం జరిగింది. పింఛను దారులు ఒక నెల తీసుకుని, తరువాత నెలలో వేరే కారణాల వలన ప్రక్క గ్రామాలకు, లేక ఇతర చోట్లకు వారు వెళ్ళడం లేక ఇతర కారణాల వలన వాళ్లు పెన్షన్ తీసుకోకపోవడాన్ని ప్రభుత్వం గమనించడం జరుగుతోంది. వారు తిరిగి వచ్చినప్పుడు వారికి వెంటనే పింఛను సౌకర్యం కల్పించే ఏర్పాటును కూడా ప్రభుత్వం చేపట్టడం జరుగుతోంది. ఆ విధంగా చూసినట్లయిచే, ఓల్డ్ ఏజ్ పెన్షన్లు, విడో పెన్షన్లు మొదలైన వాటికి సంబంధించి జనవరి 2011లో సుమారుగా 94,467 మందికి, అదేవిధంగా ఫిబ్రవరి 2011లో 14,822 మందికి మొత్తం కలిపి సుమారుగా 1,09,289 మందికి పెన్షన్లు ఇవ్వడం జరిగింది. ఒకరికి రూ.400, ఫిబ్రవరిలో రూ.600 చొప్పున మూడు నెలలలకు సంబంధించి పెన్షన్లు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా డిజేబుల్‌కు సంబంధించిన వారికి కూడా జనవరిలో అంటే రూ.500 చొప్పున రెండు నెలలకు సంబంధించి 10,901మందికి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఫిబ్రవరిలో మూడు నెలలకు సంబంధించి రూ.1500ల చొప్పున సుమారుగా 1,452 మందికి, అలాగే మిగిలిన వారికి టోటల్‌గా చూసినట్లయితే, సుమారుగా 1,22,000 మందికి పెన్షన్లు ఇవ్వడం జరిగింది. ఎవరైనా గ్రామాలలో లేని వారికి మళ్ళీ తిరిగి అప్పీలు చేసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తోంది. ఇంతకు ముందు ఎవరికీ ఎరియర్స్ ఇచ్చే అవకాశం లేదు, కానీ ప్రస్తుతం జీవో 125 ప్రకారం వారికి ఎరియర్స్‌తోబాటు, పెన్షన్లు ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకువచ్చి, పేదల సంక్షేమం కోసం ఎవరికైతే జీతం ఇచ్చే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతోందో, ఆ విధంగా అందరికీ ఇవ్వాలనే కార్యక్రమంలో దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని రోశయ్య గారు, అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిగారు కూడా కంటిన్యూ చేస్తున్నారు. ఇప్పటివరకూ సుమారుగా 76,96,000 మందికి ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వడం జరుగుతోందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.00

మిస్టర్ చైర్మన్ : తాత్కాలిక వలసల గురించి వారు డిస్ప్యూట్ చేస్తున్నారు.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి ( గుంటూరు ) : సర్, రచ్చబండ కార్యక్రమంలో 464 మంది వికలాంగులకు పెన్షన్ ఇవ్వాల్సి వుంది. పిడుగురాళ్లలో వికలాంగులు 464 మంది వుంటే, అందులో 200 మంది వికలాంగులు వలస పోతారా ? అధికారులు మంత్రి గారికి సరియైన సమాచారం ఇవ్వడం లేదని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి ః వికలాంగులకు ఏమైనా పని వుండి గ్రామం నుంచి బయటకు వెళ్లిపోయి వుంటే, అటువంటి వారిని జాబితా నుంచి తొలగించి ఇవ్వడం జరిగింది. వారు అడుగుతున్నట్లుగా మైగ్రెంట్స్ అని నేను అనుకోవడం లేదు. ' సదరం ' కార్డ్స్ ద్వారా వారికి సర్వీస్ చేయడం జరుగుతోంది. ఆ కార్డుల ద్వారా అక్కడ లేని వారికి పెన్షన్ కట్ చేయడం జరిగింది. అటువంటి వారికి జిల్లా లెవెల్‌లో క్యాంపులు నిర్వహించి పెన్షన్లు ఇచ్చే ప్రయత్నం చేయడం జరుగుతోంది. టెంపరరీ మైగ్రెంట్స్ ఎవరైతే వున్నారో వారందరికీ, రచ్చబండ కార్యక్రమం ద్వారా అప్లికేషన్లు పెట్టుకుంటే, వారికి తిరిగి పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది.

## జిల్లాల వారీ బి.సి. హాస్టల్స్‌లో గ్రాంట్ల దుర్వినియోగం

ప్రశ్న నెం.5401 (75)

సర్వశ్రీ/శ్రీమతి బొమ్మిడి నారాయణరావు, మసాల పద్మజ, బోడకుంటి వెంకటేశ్వర్లు

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. వివిధ జిల్లాలలోని విద్యార్థుల హాస్టళ్లలో అధికారులు చేసిన గ్రాంట్ల దుర్వినియోగం గురించి బిసి సంక్షేమ కమిటీ, నిఘా శాఖ నివేదించాయా ?

ఆ. నియోజకవర్గం స్థాయి హాస్టళ్లలో ఒక సంవత్సరం నుండి, ఇతర హాస్టళ్లలో చాలా కాలం నుండి మెస్ ఛార్జీలను చెల్లించని విషయం వాస్తవమేనా ?

ఇ. ఈ హాస్టళ్లకు చెల్లించాల్సిన మొత్తాల పరిమాణమెంత ?

ఈ. కమిటీ, నిఘా శాఖ నివేదికలపై తీసుకున్న చర్య ఏమిటి ? హాస్టళ్లను మెరుగు పరచడానికి తీసుకున్న చర్యలేమిటి ?

## గౌ. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి ( శ్రీ బి. సారయ్య )

అ. అవునండీ

ఆ. లేదండీ

ఇ. రూ.4.08 కోట్ల బకాయి మొత్తాన్ని చెల్లించాల్సి వుంది.

ఈ. క్రమబద్ధంగా హాస్టళ్లను సందర్శించాలని జిల్లా స్థాయి అధికారులందరినీ ఆదేశించడమయింది. రేషన్ కార్డు నెంబర్లతో హాస్టల్ బోర్డర్లందరి డేటా బేస్‌ను రూపొందించడమవుతున్నది. నిందితులైన హాస్టల్ సంక్షేమ అధికారులను సస్పెండ్ చేసి విచారణను ప్రారంభించడమయింది.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు ( పశ్చిమగోదావరి ) ః అధ్యక్షా, సంక్షేమ హాస్టల్స్, సిబ్బందికి సంక్షేమాన్ని, విద్యార్థులకు సంక్షోభాన్ని మిగిల్చే కేంద్రాలుగా మారిపోయాయి అన్న సంగతి నా కంటే బాగా మంత్రి గారికే తెలుసు. మంత్రిగారు గతంలో బిసి వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌గా వున్నపుడు ఆయనతోపాటుగా చాలా హాస్టల్స్‌ను తిరిగే భాగ్యం నాకు కలిగింది. మంత్రి గారేమో ముసి ముసి నవ్వులు నవ్వుతున్నారు.

ఎ.సి.బి. తనిఖీలో రూ.15 కోట్లు నిధులు సంక్షేమ శాఖ సిబ్బంది స్వాహా చేసినట్లుగా మనకు తెలుస్తోంది. అది వాస్తవమా కాదా ? మెనూ ప్రకారం హాస్టల్స్‌లో విద్యార్థులకు ఆహారం అందడం లేదని మీరూ, మేమూ చేసిన తనిఖీలో రుజువైంది. ఈవాళ ఆ విషయం ఎక్కడుంది ? కోడి గుడ్లు అన్నారు, కోడి గుడ్లు లేవు. మనం చూసాము. సుమారు ఎనిమిది లక్షల మంది విద్యార్థులు సంక్షేమ హాస్టళ్లలో వున్నట్లుగా రికార్డు, అందులో 2.40 లక్షల మంది బోగస్ విద్యార్థులే. ఆ డబ్బును సిబ్బంది స్వాహా చేస్తున్నారని మన దృష్టికి అనేకసార్లు వచ్చింది. దాని మీద మీరు మంత్రి అయిన తరువాత చర్య తీసుకుంటున్నారా లేదా ?

హాస్టల్స్‌కు బకాయిలు వున్నాయని మంత్రి గారు ఒప్పుకున్నారు. అవి ఎప్పుడు రిలీజ్ చేస్తారు ? ప్రతినెలా వారికి డబ్బులు ఇవ్వకపోతే వారు విద్యార్థులకు సరియైన భోజనం ఎట్లా అందజేస్తారు ? హాస్టల్ నిర్వహణ మీద ఏమైనా ఒక కమిటీని వేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా ?

డా. మసాల పద్మజ (కర్నూలు ) ః మంత్రి గారు రెండవ ప్రశ్నకు సమాధానమిస్తూ లేదండీ అన్నారు. వాస్తవంగా చాలా హాస్టల్స్‌లో ఒక సంవత్సరం నుంచీ మెస్ ఛార్జెస్ ఇవ్వడం లేదు. ప్రతి హాస్టల్ లోనూ లక్ష నుంచి రెండు లక్షల రూపాయల వరకూ బకాయిలు వున్నాయి. ఈ విషయం మీద క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. నాలుగు కోట్ల రూపాయల బకాయిలు మీరు ఎప్పటిలోగా చెల్లిస్తారు ? బిసి హాస్టల్స్‌లో తీవ్రమైన వార్డెన్ల కొరత వుంది. ఆ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, ఈ హాస్టల్స్ పరిస్థితి గురించి గతంలో వారు శాసన సభ్యులుగా, నేను పార్లమెంటు సభ్యులుగా వున్నపుడు వరంగల్లు జిల్లాలో ఎన్నో హాస్టళ్లను విజిట్ చేసినపుడు హాస్టళ్లలో జరిగే అనేక అక్రమాలు వెలుగు చూసాయి. వరంగల్ జిల్లాలో చాలా మటుకు ఎసిబి దాడుల వల్ల రికవరీలు చేయడం జరిగింది. కాబట్టి, ఉత్సాహవంతులు, బడుగు బలహీన వర్గాలకు చెందిన మంత్రి గారు ఈ మధ్యనే మంత్రి అయ్యారు కాబట్టి, అదే ఉత్సాహంతో బిసి హాస్టళ్ల నిర్వహణలో వున్న లోపాలను అన్నిటినీ సరిదిద్దే విధంగా స్పీడ్‌గా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. చాలా హాస్టళ్లలో వార్డెన్లు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇన్‌ఛార్జెస్‌తోనే నడుస్తున్నాయి. అందువల్ల త క్షణమే ఖాళీగా వున్న వార్డెన్ పోస్టులను భర్తీ చేసి హాస్టళ్లు సక్రమంగా నడవడానికి కృషి చేయాలని కోరుతున్నాను. ఫీజు రీఎంబర్స్‌మెంట్ కూడా ప్రభుత్వానికి తలనొప్పిగా తయారైంది. దానిని కూడా త్వరితగతిన చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీ బి. సారయ్య (వరంగల్ తూర్పు ) ః అధ్యక్షా, గౌరవ వెనుకబడిన తరగతుల శాసన సభా సంఘం 2010 జూలై, ఆగస్టు మాసాలలో చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలను సందర్శించడం జరిగింది. చిత్తూరులో బిసి బాలికల వసతి గృహంను, శ్రీకాకుళం పట్టణంలో బిసి బాలుర వసతి గృహంను సందర్శించింది. విద్యార్థుల అటెండెన్స్‌లో గల భారీ వ్యత్యాసాన్ని చూసి, సంబంధిత వసతి గృహం అధికారిని సస్పెండ్ చేయమని రికమండ్ చేయడం జరిగింది. కమిటీ సిఫార్సు మేరకు వసతి గృహం అధికారిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం జరిగింది.

తరువాత రాష్ట్రంలో వున్న బిసి వసతి గృహాలన్నిటినీ పరిశీలించమని ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. బిసి వసతి గృహాలన్నిటిలో అవతవకలు అరికట్టడానికి, విద్యార్థుల వివరాలను, వారి కుటుంబ రేషన్ కార్డుల సంఖ్యతోపాటు మిగిలిన వివరాలను కంప్యూటీకరించి తద్వారా బోగస్ క్లెయిమ్‌లను అరికట్టి, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు చేపట్టడం జరిగింది.

ఉ. 11.10

హాస్టళ్ల కొరకు బడ్జెట్‌లో రూ.293 కోట్లు కేటాయించాము. బుక్స్, యూనిఫామ్, కాస్మొటిక్స్, మెస్ ఛార్జీల కొరకు రూ.80.49 లక్షలు ఇవ్వడం జరిగింది. ఇంకా రూ.4.08 లక్షలు బకాయిలు ఉన్నాయి. వీటిని త్వరలో చెల్లించడానికి ప్రయత్నం చేస్తున్నాం. నారాయణరావు గారు హాస్టళ్ల తనిఖీ విషయం చెప్పడం జరిగింది. ముఖ్య కార్యదర్శి ద్వారా సంబంధిత అధికారులందరికీ ఆదేశాలివ్వడం జరిగింది. ఎప్పటికప్పుడు గతంలో గౌరవ శాసన సభ్యులు, శాసన పరిషత్ సభ్యులు, పార్లమెంటు సభ్యులు ప్రజా ప్రతినిధులందరు కూడా హాస్టళ్లల్లో నిద్ర పోవడమే కాకుండా అక్కడి స్థానిక పరిస్థితులు తెలుసుకుని జిల్లా కలెక్టర్ల దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఎన్నో సమస్యలు తీసుకు వచ్చారు. వాటి మీద చర్యలు తీసుకోవడానికి ఈ మధ్యనే రెవ్యూ చేయడం జరిగింది. తప్పకుండా అన్ని చర్యలూ తీసుకుంటాం. వసతి గృహాల్లో కూడా విద్యార్థుల కొరకు 300 వార్డెన్ పోస్టులు భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. 900 పోస్టులు నాలగవ తరగతి వాళ్లకు ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, నిద్రపోయే వాళ్లను లేపగలం గానీ నిద్ర నటిస్తున్న వాళ్లను లేపలేం. ప్రభుత్వం మూడు జిల్లాలో ఏసిబి రైడ్స్ చేసింది. తిప్పేస్వామి గారు ఛైర్మన్‌గా నియమించిన బిసి సంక్షేమ కమిటీ కొన్ని జిల్లాలో తిరిగి ఎంక్వైరీ రిపోర్టును సబ్‌మిట్ చేయడం జరిగింది. విజిలెన్స్ డిపార్ట్‌మెంటు వాళ్లు కూడా ఎంక్వైరీ రిపోర్టు సబ్‌మిట్ చేశారు. చాలా అవకతవకలు జరుగుతున్నాయి, కోట్లాది రూపాయలు వార్డెన్లు మిస్‌యూజ్ చేస్తున్నారని నిర్ధారణ అయింది. మెదక్‌లో ఉన్న సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీసుధ రూ.3 కోట్లు కాలేజీ స్టూడెంట్స్‌కిచ్చిన డబ్బును తమ ఖాతాలో జమ చేసుకోవడం జరిగిందని రిపోర్టులు సబ్‌మిట్ చేశారు. ఇంకా మిగిలిన వాళ్లు నెలకు లక్ష రూపాయలు డైవర్ట్ చేస్తున్నారని చెప్పడం జరిగింది. ఇన్ని జరిగిన తరువాత యాక్షన్ ఏమిటనేది మంత్రి గారి నుంచి ఆశిస్తాం. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రశ్న వేస్తే సమాధానం చెబుతారు. అలాగే ఉంది ఈ సభలో క్వశ్చన్ అవర్ కూడా. ఇంత టైము వేస్ట్ చేసుకుంటూ మేమెందుకు ప్రశ్నలు వేస్తాం? ఏదో ఒక సమాధానం వస్తుంది, ప్రజలకు ఉపయోగ పడేలా సమాధానం ఇస్తారని, రిలీఫ్ వస్తుంది, రెమెడీ ఇస్తారని ఆశిస్తున్నాం. రిలీఫ్ ఉండదు, రెమెడీ ఉండదు. ఏమీ ఉండదు. ఏమి జరిగింది అక్రమాలు రుజువయ్యాయా అంటే రుజువయ్యాయి అన్నారు. అవకతవకల మీద ఏమి చర్య తీసుకున్నారనే దానికి సమాధానం లేదు. అసలు గవర్నమెంటు ఉందా? గవర్నమెంటు ఉంటే ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ బసవరాజు సారయ్య : అధ్యక్షా, నేను ముందే జవాబు చెప్పడం జరిగింది. ఎవరైతే కరప్షన్ చేశారో వారిని సస్పెండ్ చేయడం జరిగింది. వారి మీద ఎంక్వైరీ మొదలైంది. ఎంక్వైరీ చేసిన తరువాత తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుంటాం. ఎంత పెద్దవాళ్లైనా సరే కఠిన చర్యలు తీసుకుంటాం. నిరుపేదల సంక్షేమం కొరకు ఉన్న హాస్టళ్లలో అవకతవకలు చేసిన వార్డెన్లపైన కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. సస్పెండ్ చేయమని చెప్పడం జరిగింది. ఇందులో ఎంత మంది ఉన్నా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం.

శ్రీ దాడి వీరభద్రరావు : మూడు కమిటీలు రిపోర్టు సబ్‌మిట్ చేశాయి. మూడు కమిటీల తాలూకు రిపోర్టు ప్రకారంగా దాన్ని persuasion చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకున్నారు. దీని మీద ఇంకా ఎంక్వైరీ ఎవరు చేయాలి? అవినీతి చేసే వాళ్లకు గవర్నమెంటు అనేది ఒకటుందనే భయం ప్రజల్లో ఉందా? ఇంకెందుకూ ? అవినీతిని చట్టబద్ధం చేసేయండి. ఎందుకండీ మనం ఇంక మాట్లాడుకోవడం? అవినీతి గురించి, అక్రమాల గురించి మాట్లాడుకోవడం దేనికండీ? మీ టైము దండగ, మా టైము దండగ. ప్రభుత్వం యొక్క ధనం అంతా దుర్వినియోగం అయ్యే పరిస్థితి.

శ్రీ బసవరాజు సారయ్య : అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వానికే కాదు అందరికీ బాధ్యత ఉంది. అవినీతిని అరికట్టి నిజమైన పరిపాలన అందించడంలో సభ్యులందరూ తమ సహాయ సహకారాలు అందించాలని నేను కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధికారుల దుర్వినియోగం వెనుక పొలిటికల్ పార్టీస్ ప్రమేయం కూడా ఉంది. రాజకీయ నాయకుల తాలూకు వత్తిడితో వాళ్ల తాలూకు దన్నుతోనే ఈరకమైన అవినీతి జరుగుతున్నది. దీన్ని అరికట్టడానికి కూడా సరియైన చర్యలు తీసుకోలేక పోతున్నారు. నియోజక వర్గానికి ఒకటి చొప్పున విమెన్ హాస్టల్ పెట్టారు. సంవత్సరం పాటు వాళ్లకు గ్రాంట్స్ లేవు. ఆ ఆడ పిల్లలు ఎక్కడని చదువుకుంటారు? ఎక్కడని తింటారు? సంవత్సరం పాటు నిధులు విడుదల చేయలేదు. హాస్టల్ పెట్టామనిపించుకోవడం, నిధులివ్వక పోవడం. దేనికండీ హాస్టల్స్ ఇచ్చింది ? హాస్టళ్లలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు, అవినీతికి ప్రభుత్వం వంత పాడుతున్నది. ప్రభుత్వం నిస్సహాయమై పోయింది. ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకోలేనటువంటి అసమర్థమైన పాలన అందిస్తున్నది. ఇటువంటి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మేము వాకౌట్ చేస్తున్నాం.

(టిడిపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ బసవరాజు సారయ్య : గౌరవ సభ్యులకు ముందే చెప్పడం జరిగింది. కమిటీ సిఫారసు మేరకు జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చిన వెంటనే సస్పెండ్ చేశారు. ఎంక్వైరీ కూడా జరుగుతున్నది. సభా కమిటీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు జిల్లా కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం బీసీ సంక్షేమం కొరకు నిరుపేదలందరికీ విద్య కొరకు కృషి చేస్తున్నది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నిఘా కమిటీ వివరాలను సభకు తెలియ చేయమనండి.

మిస్టర్ ఛైర్మన్ : యాక్షన్ తీసుకుంటున్నామన్నారు. రాధాకృష్ణయ్య గారూ సప్లిమెంటరీ ప్రశ్నలు అడగండి.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య ( నెల్లూరు ) : అధ్యక్షా, 300 బీసీ హాస్టళ్లను శాంక్షన్ చేసి, 300 వార్డెన్ పోస్టులను కూడా ఫిలప్ చేయడానికి అనుమతించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. బీసీ సంక్షేమం కొరకు ఈ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు చాలా అభినందనీయం. నాది ఒక చిన్న రిక్వెస్ట్. హౌస్ కీపింగ్ సిబ్బందిని ఔట్ సోర్సింగ్‌లో తీసుకోవడానికి నిర్ణయం తీసుకున్నారు. ఇది పెద్ద ప్రాబ్లమ్ అయిపోతున్నది. ప్రభుత్వానికి కూడా దారిన పోయే శనిని మా వాకిటి దాకా వచ్చిపొమ్మన్నట్లుగా ఈ అవుట్ సోర్సింగ్ విధానం ఉంది. ఏ అవుట్ సోర్సింగ్ విధానంలో ఎక్కడ ఏ డిపార్ట్‌మెంటులో ఎవరికి మనం ఇచ్చినా కూడా వాళ్ల ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదు. ప్రభుత్వం బిల్లు పే చేయనిదే వాళ్లు పే చేయడం లేదు. దానికి తోడు ప్రతి ఒక్కరికీ రూ.400/- లేదా రూ.500/- డబ్బులు మిగుల్చుకుని ఎప్పుడో మూడు నెలలకో, ఐదు నెలలకో, ఆరు నెలలకో ప్రభుత్వం ఏరోజు డబ్బులిస్తే ఆరోజు ఇస్తున్నారు. దీనికెందుకు టెంపరరీగా ఇన్ని సంవత్సరాలని రిక్రూట్ చేసే విధానం చేయలేదు ? ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజ్ ద్వారా డైరెక్ట్‌గా పెట్టుకునే విధానాన్నేమన్నా ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని అడుగుతున్నాను.

శ్రీ బసవరాజు సారయ్య : అధ్యక్షా, ఏ ప్రశ్నకు అవునండీ., బీ ప్రశ్నకు కంటింజెన్సీ ఏర్పాట్లతో తాత్కాలిక అప్రాతిపదికన మొత్తం 49 హాస్టళ్లను ప్రారంభించడమయింది. 02.07.2010 తేదీ గల బిసిడబ్ల్యు (బి.2) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.16 ద్వారా ప్రభుత్వం, డిఎస్‌సి ద్వారా (జిల్లా ఎంపిక కమిటీ) రిక్రూట్ చేయవలసిన 300 హాస్టల్ సంక్షేమ అధికారుల పదవులను, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన హౌస్ కీపింగ్ సిబ్బంది పదవులను మంజూరు చేసింది. హాస్టలు సంక్షేమ అధికారుల రిక్రూట్‌మెంటుకు చర్యను ప్రారంభించడమయింది. రిక్రూట్‌మెంటు ప్రక్రియను త్వరలో పూర్తి చేయడానికి, మిగతా హాస్టళ్లను ప్రారంభించడానికి ప్రభుత్వం అన్ని చర్యలను చేపడుతుంది.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, ఔట్ సోర్సింగ్ లేకుండా నేరుగా టెంపరరీ బేసిస్‌లో 10 సంవత్సరాలైనా, 15 సంవత్సరాలైనా ప్రభుత్వమే ఎందుకు చేయకూడదు ? ఎంతో ఆదాయం వస్తుంది కదా!

శ్రీ బసవరాజు సారయ్య : అధ్యక్షా, బీసీల్లో ఉన్నత విద్య కొరకు 300 కళాశాల వసతి గృహాల కొరకు ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.16, బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు ద్వారా 02.07.2010 తేదీన జివో మంజూరు చేయడం జరిగింది. ఒక్కొక్క వసతి గృహం యొక్క విద్యార్థుల సంఖ్య 100. ఇప్పటికి 49 వసతి గృహాలను ప్రారంభించడం జరిగింది. 300 వసతి గృహాల కొరకు 300 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల రిక్రూట్‌మెంటు ప్రతిపాదన మరియు 900 మంది నాలుగవ తరగతి సిబ్బంది ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన నియమించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడమయింది. గత 5, 6 సంవత్సరాల నుండి నియామకాలు జరగక పోవడం వలన ఆ అవకాశాన్ని అర్హత గల వారు ఉపయోగించుకోవడానికి వీలుగా చాలా బీసీ సంఘాల అభ్యర్థన మేరకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు గల వయో పరిమితిని 34 నుంచి 39 కి పెంచవలసిందిగా కోరడం జరిగింది. వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టుల నియామకం కొరకు మహిళల కోటా క్రింద 33 శాతం కేటాయించవలసిందిగా కూడ కోరడం జరిగింది. ఈ రెండు అంశాలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఉత్తర్వులు కూడా త్వరలోనే ఇవ్వడం జరుగుతుంది. హాస్టళ్లను కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుంది.

## పన్నులు ఇతర చార్జీలు వంటి వసూళ్లను జిహెచ్ ఎంసికి బదలీ చేయడంలో జాప్యం

ప్రశ్న నెం.5387 డా.కె.నాగేశ్వర్, ఎం.ఎల్.సీ.,

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) పన్ను, ఇతర ఛార్జీలుగా ప్రభుత్వం వసూలు చేసే మొత్తాలను జిహెచ్ఎంసికి బదిలీ చేయడంలో విపరీతమైన జాప్యం జరుగుతున్నదా ;

ఆ) అయితే, జిహెచ్ఎంసికి చెల్లించాల్సిన బకాయిల మొత్తం ఎంత; బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారు?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం.మహీధర్ రెడ్డి ) ః

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.కె.నాగేశ్వర్ (మహబూబ్‌నగర్) ః అధ్యక్షా, ఈ సమాధానం ఎంత సత్యదూరమో మీరే ఆలోచించండి. నేను అడిగిన ప్రశ్న ప్రభుత్వం వసూలు చేసిన పన్నుల్లో జిహెచ్ఎంసీకి ఇవ్వాల్సినవి ఇస్తున్నారా, లేదా? నేను జీహెచ్ఎంసీ నుంచి సేకరించిన వివరాలు చెబుతాను. మోటర్ వెహికల్ ట్యాక్స్ 12th Finance Commission ప్రకారం 10 శాతం మునిసిపాలిటీలకు రావాలి. మొత్తం ఆదాయం రూ.500 కోట్లు వస్తున్నదంటే అందులో రూ.50 కోట్లు జీహెచ్ఎంసీకి రావాలి, కానీ ఇచ్చింది కేవలం రూ.63 లక్షలు. Property Tax రూ.180/- కోట్లు ఇవ్వాలి. ఇచ్చింది కేవలం రూ.20 కోట్లు. ప్రొఫెషనల్ ట్యాక్సులో 95 శాతం మునిసిపాలిటీకి రావాలి. జీహెచ్ఎంసీకి రూ.187 కోట్లు రావాలి. కనీసం రూ.50 కోట్లన్నా ఇచ్చారో లేదో చెప్పమనండి. అంటే మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఇవ్వాలని నేను అనలేదు. ప్రభుత్వం వసూలు చేసిన పన్నుల్లో జీహెచ్ఎంసీకి రావలసింది ఉందా లేదా అని అడిగాను. మంత్రి గారు లేదు, ప్రశ్న ఉత్పన్నం కాదని సమాధానం చెబితే అది సభను తప్పు దోవ పట్టించడం కాదా?

ఉ.11.20

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా ! పన్ను, ఇతర ఛార్జీలుగా ప్రభుత్వం వసూలు చేసే మొత్తాలలో జిహెచ్‌యంసికి బదిలీ చేయడంలో విపరీతమైన జాప్యం జరుగుతోంది. బదిలీ చేయడంలో యం.ఎ అండ్ యు.డి డిపార్టుమెంట్ ద్వారా ఎలాంటి జాప్యం జరగడంలేదు. 2010-11 సంవత్సరంలో రు.73 కోట్ల 33 లక్షలు బడ్జెట్‌లో అలోకేషన్ చూపించాము. ఆ డబ్బు ప్రభుత్వం నుండి విడుదలైన వెంటనే మేము యం.ఎ అండ్ యు.డి డిపార్టుమెంట్ ద్వారా వెంటనే జిహెచ్‌యంసికి ఆ డబ్బులను బదిలీ చేస్తున్నాము. జి.ఓ.యం.యస్ నెంబర్ 212, తేది15.5.2010 కొంత మొత్తాన్ని బదిలీ చేయడం జరిగింది. రెండవది జి.ఓ.యం.యస్ నెంబర్ 344. తేది7/8/2010 ద్వారా మిగిలిన రు.73 కోట్ల 33 లక్షలను బదిలీ చేయడం జరిగింది.

డాక్టర్ కె.నాగేశ్వర్ : అధ్యక్షా ! మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఒక దగ్గర, ఆర్థిక శాఖ ఒక దగ్గర పనిచేయదు కదా. అలాగే ప్రభుత్వానికి కూడా సమిష్టి బాధ్యత ఉంటుంది. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం బదిలీ అంటే Transfer of resources from the State Government to municipality. కానీ మంత్రిగారు Transfer of resources from the Municipal Department to GHMC అంటున్నారు. రాజ్యాంగంలోని ప్రిన్సిపుల్స్‌ను కూడా మంత్రులు పట్టించుకోకపోతే మమ్మల్నేం చేయమంటారు? ప్రాంతాల వారీగా ప్రభుత్వం చీలిపోయిందనుకున్నాం గానీ శాఖల వారీగా కూడా ప్రభుత్వం చీలి పోయిందా? మేం రెండు జుట్లు పట్టుకొని పీక్కొని కూర్చోవాలా? మంత్రిగారిని సరిగ్గా సమాధానం చెప్పమని మీరైనా ఆదేశించండి. ప్రతి ప్రశ్నకు లేదు, ఉత్పన్నం కాదని మంత్రి గారి సమాధానాలకు గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇంతకుముందే అభ్యంతరం తెలిపారు. అధ్యక్షా! 74వ రాజ్యాంగ సవరణ గురించి మీకు తెలుసుకదా. మీరైనా చెప్పండి. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి జిహెచ్‌యంసికి బదిలీనా?

(అంతరాయం)

MR CHAIRMAN : I am not allowing hundred percent. Without my permission, nothing will go on record.

(అంతరాయం)

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా ! ప్రొఫెషనల్ ట్యాక్స్ చట్టం, 1987 ప్రకారం కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంట్‌వారు ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను వసూలు చేస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్స్ సిబ్బందికి ప్రభుత్వం నుండి శాలరీలు పోవడం లేదు కాబట్టి ఎ.పి ట్యాక్స్ అండ్ ప్రొఫెషన్ ట్రేడర్స్ కాలింగ్స్ అండ్ ఎంప్లాయిమెంట్స్ యాక్ట్ 2010, సెక్షన్ 35 ప్రకారం, ప్రొఫెషనల్ ట్యాక్స్ మొత్తం ధనాన్ని కూడా ఫలానా మున్సిపాలిటీ కార్పొరేషన్స్‌కు బదిలీ చేయాలని ఈ యాక్ట్‌లో నిర్దేశించడం జరిగింది. దీని ప్రకారం జిహెచ్ఎంసి వారు ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను మేమే సొంతంగా వసూలు చేసుకుంటాము ఆ అధికారాలు ఇవ్వండని, లేదా వసూలైన మొత్తంలో 95 శాతాన్ని కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంట్ నుండి డైరెక్టుగా మా అకౌంట్‌కు బదిలీ చేయండని కోరుతూ ప్రభుత్వానికి రెండు ప్రతిపాదనలు పంపించారు. ఈ రెండూ కూడ ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే దీనికి సంబంధించిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

డాక్టర్ కె.నాగేశ్వర్ : అధ్యక్షా! నేను అడిగింది ఏమిటి? మేం ఏమంటున్నాం? మీరు వాస్తవం చెప్పండి. యస్ బకాయిలు ఉన్నాయి, ఇవ్వడం లేదు, ఇస్తాం, రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నాయి అని చెప్పమనండి. బకాయిల విషయంలో అధికార పార్టీకి చెందిన నగర మేయర్, కమీషనర్‌గారు ప్రభుత్వానికి ఉత్తరం వ్రాసారా, లేదా? చెప్పమనండి. ఒక విషయంపై సమగ్రమైన అధ్యయనం చేసే సభకు వస్తాము. మంత్రులు కూడా అధ్యయనం చేసి వస్తారనుకుంటాము. మంత్రులను సమాధానం చెప్పమంటున్నాము.

శ్రీ ఎం.యస్ ప్రభాకర్‌రావు(హైదరాబాద్ ) : అధ్యక్షా ! గ్రేటర్ హైదరాబాద్, హైదరాబాద్ కొరకు దాదాపు 7 వేల కిలోమీటర్లు రోడ్లు మెయింటైన్స్ కోసం చేస్తున్నారు. ఈ రోడ్స్‌కు మోటర్ వెహికల్ యాక్ట్ కింద పర్మిషన్ ఇచ్చేవారు. సబ్సిక్వెంట్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత ఈ రోడ్ల రెస్పాన్సిబిలిటీ తీసుకొని కేవలం 10 పర్సంట్ ఇస్తామని చెప్పడం జరిగింది. ఇంతకుముందు ఏ శాఖకు ఆ శాఖవారే ఆస్థిపన్ను కట్టేవారు. 1997లో అన్ని డిపార్టుమెంట్స్ వారు కలిసి ఒకే మొత్తంగా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లిస్తామన్నారు. వారు మొత్తం రూ.183 కోట్లు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సి ఉంటే, కేవలం రూ.20 కోట్లు కూడా ఇవ్వడం జరగలేదు. దీనివల్ల మున్సిపల్ కార్పొరేషన్‌కు చాలా ఇబ్బంది కలిగి, అభివృద్ధి ఆగిపోతోంది. గవర్నమెంట్ నుంచి వచ్చే నిధులు కూడా రావడంలేదు కాబట్టి చాలా ఆవేదన చెందుతున్నారు. ప్రొఫెషనల్ ట్యాక్స్ క్రింద 2007-08లో రూ.137.07 కోట్లు వసూలు చేస్తే, మున్సిపాలిటీకి రూ.130 కోట్లు రావలసి ఉండగా ఇచ్చింది రూ.46 కోట్లు మాత్రమే. అదే విధంగా 2008-09లో రూ.156.15 కోట్లు వసూలు చేస్తే వాస్తవంగా రావలసింది 140 కోట్లు కాగా ఇచ్చింది మాత్రం రూ.12 కోట్లు. దయచేసి జిహెచ్‌యంసికి ఇవ్వాల్సిన బకాయిలు చెల్లిస్తే అభివృద్ధి చాలా సవ్యంగా జరుగుతుందని నా ఉద్దేశ్యం.

డాక్టర్ కె.నాగేశ్వర్ : అధ్యక్షా ! రేపు సరైన సమాధానంతో సభకు రమ్మని మీరు మంత్రిగారిని ఆదేశించండి.

శ్రీ యం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా ! పూర్తి సమాచారంతోనే సభకు వచ్చాము. మా డిపార్టుమెంట్ పరంగా, మా దగ్గర లభ్యమైన సమాచారాన్ని, ఉన్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకువస్తున్నాము. ప్రభుత్వం బడ్జెట్‌లో జిహెచ్‌యంసికి ఏ మొత్తాలను కేటాయించిందో, వాటిని యం.ఎ అండ్ యుడి డిపార్టుమెంట్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసి జిహెచ్‌యంసికి మేం సకాలంలో అందజేస్తున్నాము. దీంట్లో ఎటువంటి జాప్యం గాని, ఏ రకమైన నిధులుగాని ఇక్కడ అట్టిపెట్టడం గానీ జరగలేదు. ఎలాంటి వివరాలకు అపోహలకు తావు లేకుండా ప్రభుత్వం తన ఖజానాలోని ఇతర మొత్తాల నుంచి కూడా హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ నగరాలకు భారీ ఎత్తున ఖర్చు పెడుతోంది.

డాక్టర్ కె.నాగేశ్వర్ : అధ్యక్షా! ప్రభుత్వం కేటాయించిన వాటి గురించి నేను అడగలేదు. ప్రభుత్వం వసూలు చేసిన పన్నులు, రాజ్యాంగ రీత్యా జిహెచ్‌యంసికి రావలసిన పన్నులు మీరు బకాయి పడ్డారా అని మాత్రమే మంత్రిగారిని అడిగాను. మంత్రిగారిపై నాకేమీ కోపం లేదు. మంత్రిగారు ఉత్సాహవంతులు. అధికారులను మందలించమనండి. It is a question of transfer of resources from State Government to Municipalities as per the 74th Constitutional amendment. రేపు మళ్ళీ పూర్తి సమాచారంతో సభకు రమ్మని మంత్రిగారిని మీరు ఆదేశించండి.

MR CHAIRMAN : Please resume your seat. Don't give any direction.

డాక్టర్ కె.నాగేశ్వర్ : అధ్యక్షా! డైరెక్షన్ కాదు, నా కోరిక ఇది.

శ్రీ యం.మహీధర్ రెడ్డి : పెద్దలు నాగేశ్వరరావు గారు చెప్పిన విషయాల మీద పూర్తి వివరాలను, అలాగే ఇప్పటి నుండి ఏవైనా బకాయిలు ఉంటే ఆ వివరాలను వారికి పంపించడం జరుగుతుంది. ఒక ప్రక్క గవర్నమెంట్ తను పెట్టే డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ నిధులను ఖర్చుపెడుతూ, రెండవ ప్రక్క బడ్జెట్‌లో నాన్ ప్లానింగ్ కింద ఏ మొత్తాలను కేటాయించిందో వాటిని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్స్‌కు అందజేస్తున్నామే కానీ ఎక్కడా, ఒక్క రూపాయి కూడా పక్కన పెట్టలేదు. అలోకేట్ చేసిన మొత్తాలను జిహెచ్‌యంసికి అందచేయడం జరిగింది. కానీ దీంట్లో ప్రభుత్వం నుండి కాకుండా సంబంధిత డిపార్టుమెంట్స్ నుంచి డైరెక్టుగా అందజేయమని జిహెచ్‌యంసి వారు అడుగుతున్నారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది, త్వరలోనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందనే చెప్పాము.

MR. CHAIRMAN: Question No.78 (5103) and Question No. 79 (5039) are postponed at the request of the Members.

ఉ.11.30

## ఏహెచ్ ఎంసి పరిధిలో దొంగతనాలు, ఇండ్ల దోపిడీలు

ప్రశ్న నెం.80 (5414)

శ్రీ ఎం.ఎస్ ప్రభాకర్‌రావు
ఎం.ఎల్.సి

ఎ) జిహెచ్‌ఎంసి పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా దొంగతనాలు, ఇండ్ల దోపిడీలు భారీ యెత్తున జరుగుతున్న విషయం వాస్తవమేనా ;

బి) అయితే వాటిని అరికట్టడంలో పోలీసులు విఫలమవ్వటానికి గల కారణాలు ఏమిటి ;

సి) ఏడాది ఏడాదికి దొంగలించిన సొత్తును స్వాధీనం చేసుకోవడంలో తగ్గుదలకు గల కారణాలు ఏమిటి ;

డి) ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి ?

## గౌరవనీయ హోం శాఖ మంత్రి
## (శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి )

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డి) దొంగతనాల సంఖ్య బాగా పెరిగి నప్పటికీ, ఆస్తి స్వాధీన శాతంలో ఎటువంటి తగ్గుదల లేనప్పటికీ, నేరాలను తగ్గించడానికి, రికవరీలను మరింత మెరుగుపరచడానికి ఈ క్రింది చర్యలు తీసుకోవడమయింది.

1. కమ్యూనిటీ పోలీసింగు పథకం క్రింద నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలలో పెట్రోలింగుకు రక్షణ దళాలను ఏర్పాటు చేయడమయింది.

2. నేరస్థులను గుర్తించడానికి, నేరస్థుల గ్యాంగులను పట్టుకోవడానికి, రికవరీలను రాబట్టడానికి ప్రత్యేక పార్టీలను ఏర్పాటు చేయడమయింది.

3. జైలు నుండి విడుదలైన నేరస్థులపై నిశితమైన నిఘాను ఉంచడమయింది. వారి కదలికలపై పర్యవేక్షణ ఉంచడమయింది.

4. ఎన్‌బిడబ్ల్యు నిర్వహణ కోసం నిరంతర ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి.

5. రాష్ట్రం / ఇతర రాష్ట్రాలలో ఎక్కడైనా అరెస్టు చేసిన నేరస్థుల గ్యాంగుల విషయంలో నిరంతరాయంగా సమాచారాన్ని పరస్పరం అందజేసుకోవడమవుతుంది.

6) క్రమం తప్పకుండా గస్తీల నిర్వహణ, చెడు ప్రవర్తన గల, నేర చరిత్ర గల, అనుమానిత నేరస్థులపై నిఘా వుంచడం వంటి పోలీసు విధులను చేపట్టడమవుతుంది.

శ్రీ ఎం. ఎస్ ప్రభాకర్ రావు : అధ్యక్షా ! మంత్రిగారు నేరాలు, దొంగతనాలు జరగడంలేదంటున్నారు. కానీ ఈ మధ్య కాలంలో గ్రేటర్ హైదరాబాద్‌లో దొంగతనాలు, నేరాలు చాలా పెరిగిపోయాయి. ఒకప్పుడు రాత్రి 2, 3 గంటలకు దొంగతనాలు జరిగితే, ఇప్పుడు పట్టపగలే మధ్యాహ్నం 12 గంటలకే జరుగుతున్నాయి. ఈ రోజు కుటుంబ పరంగా ఒక పెళ్ళికో, సినిమాకో, షికారుకో పోవాలంటే, వెళ్ళి వచ్చేటప్పటికే ఇల్లంతా దోచేస్తున్నారు. రికవరీ టోటల్‌గా ఫెయిలయ్యింది. రికవరీయే లేదు. సైబరాబాద్‌లోనే నేరాల సంఖ్య ఎక్కువగా కనబడుతోంది. మాదగ్గరున్న సమాచారం ప్రకారం హైదరాబాద్‌లో ఇన్సిడెంట్స్ ఆఫ్ క్రైమ్ 16,424, మర్డర్స్ 160, రాబరీస్, చీటింగ్స్ కూడా ఎక్కువగా నగరంలో జరుగుతున్నాయి. పెట్రోలింగ్ చేస్తున్నామని మంత్రి గారంటున్నారు. కానీ పెట్రోలింగ్ లేదు, ఏం లేదు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో దాదాపు 500 రాబరీస్ జరుగుతుంటే కేవలం 100, 50 కేసులకు మాత్రమే ఎఫ్.ఐ.ఆర్ రాస్తున్నారు. రికవరీస్ అయిన తరువాత రికవరీ అయింది కాబట్టి అప్పుడు కేసు పెట్టి రికవరీ అయినదాంట్లో 50, 50 అని మాట్లాడుకుంటున్నారు. ప్రతి పోలీసు స్టేషన్‌లో ఉన్న పోలీసు స్టాఫ్‌ను బందోబస్తుకు, వేరే దానికీ ఉపయోగిస్తున్నారు గానీ, రికవరీస్‌కు, దొంగతనాలు అరికట్టడానికి, డెకాయిట్స్ అరికట్టడానికి ఉపయోగించుకోవడంలేదు. కాబట్టి వెంటనే మంత్రిగారు కూడా రికవరీ విషయంలో ఏదైనా స్పెషల్ టీంను పెట్టి, ఒక రెండు నెలలలోనో, ఆరు నెలలలోనో రికవరీ కావాలని ఒక టైం బౌండ్ పెట్టాలి. ఈ మధ్య ఎం.ఎల్.సి విల్సన్ గారి క్వార్టర్‌లో దొంగతనల జరిగింది. ఇప్పటివరకు రికవరీ లేదు. దాదాపు రెండు నెలలైంది. ఒక శాసనమండలి సభ్యుని విషయంలోనే ఈ విధంగా ఉంటే మామూలు వాళ్ళ విషయం ఎలా ఉంటుంది ?

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం ) : అధ్యక్షా ! జిహెచ్‌యంసి ఏరియాలో క్రైమ్‌కు సంబంధించి గత మూడు సంవత్సరాల నుండి తీసుకుంటే, ఈ సంవత్సరం కొంతవరకు తగ్గింది. 2008 సంవత్సరంలో 2425 కేసులు, 2009 సంవత్సరంలో 2300 కేసులు, 2010 సంవత్సరంలో 2245 కేసులు రిజిస్టర్ అయ్యాయి. రికవరీ శాతం తగ్గనప్పటికీ పోలీసు శాఖ తరఫున తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇక రికవరీస్ మూడు సంవత్సరాల నుండి తీసుకుంటే 2008లో 41 శాతం, 2009లో 41 శాతం, 2010లో 49.23 శాతం రికవరీస్ చేయడం జరిగింది. రికవరీస్ సొంతదార్లకు అందించే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాలని డిజిపిగారు ఈ రోజే ఒక మెమో కూడా ఇచ్చారు. స్థానికంగా ఉన్న ప్రజలు కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలలో అవేర్‌నెస్ తీసుకువచ్చే ప్రయత్నం కూడా పోలీసు శాఖ తరఫు నుండి చేయడం జరుగుతోంది. ఇటీవల నేరగాళ్ళకి సంబంధించిన ఒక డాటా కూడా ప్రిపేర్ చేయడం జరిగింది.

దొంగతనం జరిగిన ప్రాంతాల వివరాలు సేకరించి, అంతకుముందు దొంగతనం చేసినవాళ్ళు ఎవరైనా అందులో ఉన్నారేమో అని ఆ డాటాతో పోల్చి చూడడం జరుగుతుంది. పెట్రోలింగ్ నిర్వహించేందుకు ప్రత్యేకంగా బ్లూ ఫోర్స్ పెట్రోలింగ్ రక్షణ వలయాన్ని ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ మధ్యన ఏ.టి.యం సెంటర్స్‌లో కూడా ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయని పోలీసు శాఖ దృష్టికి వచ్చింది. వాటి నివారణకు ఏటియం సెంటర్‌లో సి.సి కెమారాలు, సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని ఆయా బ్యాంకు అధికారులను కోరడం జరిగింది. ఒక నెల రోజులపాటు భద్రపరిచే సి.సి కెమెరాలను ఏర్పాటు చేయాలని బంగారు షాపుల వారికి, కూడా డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. ప్రతి కాలనీలో అవేర్‌నెస్ ప్రోగ్రాం ఏర్పాటుచేసి ఎవరైనా తాళాలు వేసి ఊర్లకు వెళ్ళినపుడు పోలీసులకు సమాచారాన్ని ఇస్తే దొంగతనం జరగకుండా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా నగరంలో కొత్తగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలకు, వివిధ సంస్థలకు లైసెన్స్ మంజూరు చేసినప్పుడే తప్పనిసరిగా సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలనే నిబంధనలను కూడా విధిస్తున్నాము. వంటవాళ్ళు, ఇంట్లో పనిచేస్తున్నవాళ్ళు దొంగతనాలకు పాల్పడుతున్నారనే సమాచారం ఉంది కాబట్టి నగరంలో డ్రైవర్‌లను, వంటమనుషులను, పనివాళ్ళను కొత్తగా పనిలోకి తీసుకునేటప్పుడు వ్యక్తిగతంగా వారి వివరాల కొరకు పోలీసు వారిని రిక్వస్ట్ చేస్తే వీరి బ్యాక్ గ్రౌండ్ అంతా సేకరించి ఆ వివరాలను యజమానులకు అందజేయాలనే ప్రయత్నం ఇప్పటికే పోలీసు శాఖ తరఫు నుంచి చేయడం జరిగింది. చైన్ స్నాచింగ్స్ ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి పార్కులు, టెంపుల్స్, జన సందోహం ఎక్కడెక్కడ ఎక్కువగా ఉంటుందో అలాంటిచోట్ల నిఘా ఏర్పాటును చేయడం జరుగుతుంది. చైన్‌స్నాచింగ్ ఎక్కువగా జరిగే ప్రాంతాలలోని ప్రజలను అలర్ట్ చేయడానికి ఈమధ్య ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరిగిందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాము. జైలు నుంచి బయటకు వచ్చిన నేరస్థులకు సంబంధించిన ఫోటోలను సి ఐ డి వెబ్‌సైట్‌లో పెడుతున్నాము. దీనివల్ల ప్రజలలో అవగాహన పెరుగుతుంది.

శ్రీ ఎం.ఎస్ ప్రభాకర్‌రావు : అధ్యక్షా ! పోలీసు డ్రస్‌లో వచ్చి దొంగతనాలు చేస్తున్నారు. ఎవరు పోలీసులో, ఎవరు దొంగలో తెలియకుండా అయిపోయింది.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా ! ఇలాంటి మోసాలకు పాల్పడకుండా ఉండడానికే నేరస్థుల ఫోటోలను వెబ్‌సైట్‌లో పెట్టి, స్థానికంగా వారిపై నిఘా కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. తద్వారా ప్రజలలో అవేర్‌నెస్ తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. నేరాలను అరికట్టడానికి, కేసులను డిటెక్ట్ చేయడానికి క్రింది స్థాయి సిబ్బంది పనితీరును గమనించేందుకు డి.ఐ.జి స్థాయి అధికారి క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తారు. పై స్థాయి అధికారుల ఆదేశాలను క్రిందిస్థాయి అధికారులు పాటిస్తున్నదీ లేనిదీ గమనించి, భౌతిక దాడులు పాల్పడేవారిపై ప్రత్యేకంగా దృష్టి సారించి దొంగతనాలు నివారించేందుకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాము.

SRI T. SRINIVASULU (Kurnool) : The measures which have just been read out by the Hon'ble Minister for Home are conventional in nature. మామూలుగా దొంగతనమో, దోపిడీనో జరిగితే తీసుకునేటటువంటి చర్యలన్నీ తీసుకుంటున్నారు. కానీ what is more important is Community Policing. This concept is to grow more and more in our state as it is being encouraged very much in other states in the Country. Under this concept, a lot of responsibility will be entrusted to the community in their respective jurisdictions. By virtue of evolving the Community Policing concept, there is every possibility of reducing small thefts and robbery besides avoiding different kinds of crimes.

My self and Dr. K. Nageshwar both have debated over this Community Policing just recently.

Further, I would like to mention that once a theft is taken place, it may not be possible for the police to recover the stolen goods hundred percent. I have every confidence that this concept will definitely reduce the offences and prevent thefts besides stopping many other crimes. Out of series of measures being initiated by the Department of Home to avoid and prevent offences and thefts, let this Community Policing be formed part of them so that it would greatly help the public at large besides making the job of the police easier.

Therefore, I request the Hon'ble Minister for Home to kindly convene a meeting with all the concerned including the Public Representatives besides the Residential Welfare Societies / Associations / Organisations and hold extensive discussions with them over Community Policing so as to evolve it and to implement it in a serious and effective manner by entrusting the responsibility to the community on par with the same concept being implemented in other parts of the country.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి : నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో ఈ కమ్యూనిటీ పోలీసింగ్ సహకారంతో ప్రత్యేకంగా పెట్రోలింగ్ ఇప్పటికే చేస్తున్నాము. గౌరవ సభ్యులు తెలియజేసినట్లు దానిని ఇంకా ఎఫెక్టివ్‌గా ఇన్‌వాల్వ్ చేస్తాము. తప్పకుండా దానిని పరిగణనలోకి తీసుకుంటాము. లోకల్‌లో ఉన్న శాఖలతోపాటు పోలీసు శాఖ కూడా పకడ్బందీగా చర్యలు తీసుకొని అదుపు జేయడానికి ప్రయత్నాలు చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము.

ఉ.11.40

మిస్టర్ ఛైర్మన్ : కమ్యునిటీ పోలీసింగ్‌ను ఉపయోగించడమనేది జనరల్ క్రైం కాదు. కమ్యునల్ టైంలో స్థానిక ప్రజలతో ఇన్‌వాల్వ్ అవడం అనేది నేరమేమి కాదు.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న చర్యలలో ఇది కూడా ఒకటి. నేరాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలలో కమ్యునిటీ పోలీసింగ్‌ల సహకారంతో ప్రత్యేకంగా పెట్రోలింగ్ ఏర్పాటు చేయడమనేది ఇప్పటికే జరుగుతోంది. ఇంకా ఎఫెక్ట్‌వ్‌గా కమ్యునిటీ పోలీసింగ్‌ను ఇన్‌వాల్వ్ చేయాలని గౌరవ సభ్యులు తెలియజేసిన దానిని తప్పకుండా పరిగణలోకి తీసుకొని, ఇంకా ఏ విధంగా చర్యలు తీసుకోవచ్చో చర్చించి తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇంకా చాలా చర్యలు తీసుకుంటాము. వీటన్నింటిని కూడా స్థానిక ప్రజల సహకారంతో పాటు, పోలీసు శాఖ కూడా పకడ్బందీగా చర్యలు తీసుకుంటూ దొంగతనాలను అదుపుచేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఉన్న డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్లను బందోబస్తు డ్యూటీకి కూడా పంపిస్తున్నారు. వాళ్లను వాళ్ల డ్యూటీకే కన్‌ఫైన్ అయ్యేటట్లు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ నుండి క్రైమ్‌ను సపరేట్ చేసి దానికి సంబంధించిన ఆఫీసర్లను అలాట్ చేయడమనేది ప్రత్యేకంగా ప్రతి పోలీస్ స్టేషన్‌లోనూ జరుగుతోంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఈమధ్య కాలంలో పోలీసు శాఖ మీద కొంత ఒత్తిడి పెరగడం వల్ల క్రైంలో ఉన్న వారిని కూడా కొంతవరకు ఉపయోగించుకోవడం జరిగిందనేది వాస్తవం. గౌరవ సభ్యులు చెప్పినట్లు, క్రైంకు సంబంధించిన ఆఫీసర్లను ఆ బాధ్యత వరకే కనఫైన్ అయ్యేటట్లు చేసి రికవరీలు ఇంకా పెరగడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: We have completed all the questions. Now, we have to attend the Lap-Top orientation program at Committee Hall of Assembly and therefore, we can again meet at 12.30 P.M. after the training class. Now, the House is adjourned to meet at 12.30 P.M. after the class.

(Then the House adjourned at 11.42 a.m., till 12.30 P.M.)

12.50pm

**(After tea break, the House re-assembled at 12.50 p.m. with the Hon'ble Chairman in the Chair)**

MR. CHAIRMAN: Today, there is no Special Mention. Mr. Seetaramulu has also forgotten this fact. Everything is going on smoothly. You have given importance to the subject of price rise so as to save the time. Now, I will take up Short Discussion on Price Rise.

## SHORT DISCUSSION ON PRICE RISE

డా. మసాల పద్మజ ( కర్నూలు ) : అధ్యక్షా, ధరల పెరుగుదలపై ముందుగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడం ప్రభుత్వం యొక్క బాధ్యత. కానీ, ఈ ప్రభుత్వం ఈ బాధ్యతను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయింది. ఎందుకంటే వంద రోజులలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని 2004 ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానం చేసింది. పెరిగిపోతున్న పెట్రోలు, డీజిలు ధరలు తగ్గిస్తాము, గ్యాస్ సిలిండర్‌పై వంద రూపాయల సబ్సిడీ ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అటువంటి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకిచ్చిన ఈ హామీలను తుంగలో తొక్కింది. ధరలను తగ్గించలేదు సరికదా ! 200నుండి 300ల శాతం పెరిగిపోయాయి. పెట్రోలు, డీజిలు ధరల రేట్లు కూడా గత ఆరు, ఏడు సంవత్సరాల కాలంలో దాదాపు 19 సార్లు పెరిగిన సందర్భాలున్నాయి. 2009 ఎన్నికల సందర్భంలో.....

మిస్టర్ ఛైర్మన్ : మానిఫెస్టో రాసిందే నేను.

డా. మసాల పద్మజ (కర్నూలు ) : మానిఫెస్టో వ్రాశారు, అలాగే అది అమలు అయ్యేట్లు చూడవలసిన బాధ్యత కూడా మీ మీద ఉంది అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : అందుకు ప్రతిపక్షం కూడా సహకరించాలి.

డా. మసాల పద్మజ : నిర్మాణాత్మకమైన సూచనలు, సలహాలు ఇస్తాము. మరి వాటిని అమలయ్యేలా ప్రభుత్వం చూడాలి కదా సార్. 2009వ సంవత్సరం ఎన్నికల సమయంలో ఆహారభద్రత చట్టం తీసుకువస్తామన్నారు. ప్రతినెలా పేదవారికి ఇచ్చే 20 కిలోల బియ్యాన్ని 30 కిలోలకు పెంచుతామని అన్నారు. అలాగే ధరలను నియంత్రించడానికి వంద కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఏమైంది ఈ హామీ? మొన్ననే లక్షా ఇరవైఎనిమిది వేల కోట్లతో ఘనంగా బడ్జెటును ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రభుత్వానికి ఈ హామీ గుర్తురాలేదా? అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. కనీసం ఇంత పెద్ద బడ్జెటులో అయిదు వందల కోట్ల రూపాయలతో అయినా సరే ధరల స్థిరీకరణ నిధిని ప్రవేశపెడితే బాగుండేది. ఏది ఏమైనా ఈ ప్రభుత్వం ధరలను క్రిందకు తీసుకురావడంలో ఘోరంగా విఫలమైంది. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారు మాట్లాడుతూ ధరలను తగ్గించడానికి తమ వద్ద 'అల్లావుద్దీన్ అద్భుత దీపం' లేదని చెప్పడం, చాతకానితనాన్ని సమర్థించుకోవడమో ఏమో అర్థం కావడం లేదు. మరి రాహుల్ గాంధీ గారు మరో పక్క ధరల నియంత్రణ బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలదేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి అధ్యక్షా, 2004 వ సంవత్సరంలో బియ్యం రేట్లు ఏ విధంగా ఉన్నాయి? ఇప్పుడు ఏ విధంగా ఉన్నాయి? కందిపప్పు, మినపప్పు, శనగపప్పు ధరలు సెంచరీలు దాటడం మనం చూస్తూనే ఉన్నాము. ఉల్లిపాయ రేటు కొన్ని సార్లు మీ వయసు కూడా దాటిపోయి ఉంటుంది అధ్యక్షా. ఒకప్పుడు ఉల్లిపాయ కోస్తేనే కన్నీళ్లు వచ్చేవి, కానీ ఈ నాడు ఉల్లిపాయ కొంటుంటేనే కన్నీళ్లు వస్తున్నాయి. ఉల్లిపాయ కొనేటప్పుడు కన్నీళ్లు వచ్చేటుట్లు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అధ్యక్షా. ఉల్లిపాయ ధరలకు కొన్ని ప్రభుత్వాలు కూలిపోయిన సంఘటనలు ఉన్నాయి. మరి అటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సరైన దిశగా తగు చర్యలు చేపట్టాలని నేను కోరుతున్నాను. ఒకప్పుడు పర్సులో డబ్బులు పెట్టుకొని చేతిలో సంచితో వెడితే కూరగాయలు వచ్చేవి. ఇప్పుడు సంచినిండా డబ్బులు పెట్టుకొని వెళ్లినా పర్సులోకి కూరగాయలు వచ్చే పరిస్థితి కనపడడంలేదు. నిత్యావసర సరుకుల ధరలు మరియు కూరగాయల ధరలు చుక్కలనంటుతున్నాయి. ధరలను చూసి చుక్కలు కూడా వాటి స్థానాలను వదిలేసి మరోలోకం వెళ్లే పరిస్థితి దాపురించింది అధ్యక్షా. నాయకులంతా హెలికాప్టర్లలో తిరుగుతున్నారు. ఆ నాయకులు ఆకాశంలో కనిపించే ధరలను నేలబాటకు తీసుకువస్తారని ఇక్కడ నేల మీద ఉండే ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ వారి ఆశ అడియాసే అయిపోతోంది. ధరలను నేలకు దించేందుకు ఈ ప్రభుత్వం ఏ విధంగానూ ప్రయత్నించడం లేదు. గతంలో ఉన్న ప్రభుత్వం వినియోగదారునికి స్వయంగా రైతే అమ్ముకునేట్లు రైతు బజార్లను ఏర్పాటు చేసింది. అయితే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రైతు బజార్లను నిర్వీర్యం చేసే పరిస్థితి కనిపిస్తోంది. కొన్ని చోట్ల ఈ రైతు బజార్లను మూసి వేయడం కూడా జరిగింది. 2009 –2010 సంవత్సరంలోనే కూరగాయల సాగు దాదాపు లక్షా ఎనభైవేల ఎకరాలకు తగ్గిపోయింది. అలాగే 18.5 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి తగ్గిపోయింది. ఈ రకంగా ధరలు పెరిగి సామాన్యుడి నడ్డి విరుస్తుంటే, మరి ఆ ధరలను తగ్గించే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. ఇంటర్వెన్షన్ మార్కెటింగ్ పద్ధతి ద్వారా సరులకు ముందే తీసుకువచ్చి ప్రైస్ హైక్‌ను కంట్రోల్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. గతంలో రూ.99లకు, 40లకు కూరగాలయలను ప్యాకేజీలాగా ఇస్తామని ప్రకటించారు. ఈ సభలో మంత్రిగారు కూడా ఈ పథకం చాలా ఎఫెక్టివ్‌గా రాష్ట్రం మొత్తం మీద అమలు అవుతున్నట్లు ప్రకటించారు. కానీ, ఎక్కడా అమలు జరగడం లేదు. ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని ఒకసారి గమనించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చౌక ధరల దుకాణాల విషయానికి వస్తే మన రాష్ట్రంలో మొత్తం 43వేల చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. వీటిని ఇంకా పెంచవలసిన బాధ్యత ఉన్నది. వీటి ద్వారా ప్రజలకు చేరుతున్న సరుకులు ఎంత అని ఆలోచించవలసిన అవసరమున్నది.

మ. 1.00

స్వయంగా ప్రణాళికా శాఖ సంఘం వాళ్లు చెప్పినది – ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కేవలం 11 శాతం మందికే నిత్యావసర వస్తువులు సక్రమంగా అందుతున్నాయి. మిగతావన్నీ ప్రక్కదారి పట్టి నల్లబజారుకు వెడుతున్నాయని అంటున్నారు. స్వయంగా ప్రణాళికా సంఘమే ఈ విధంగా ప్రకటించినా కూడా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు అయినా లేకపోవడం, చాలా దురదృష్టకరం. ఒకప్పుడు అసలు నల్ల డబ్బును స్విస్ బ్యాంకులో దాచుకునేవారు. ఈ రోజున పరిస్థితి ఎంత దౌర్భాగ్యంగా ఉందంటే, పప్పు ధాన్యాలను కూడా ఆ వరుసలో చేర్చేశారు. మనం పప్పులను కేజీ రూ.70, రూ.80 పెట్టి కొంటుంటే, మన రాష్ట్రంలో ఉన్న పప్పు ధాన్యాలు అంతా ప్రక్క రాష్ట్రాల గోడౌన్లకు తరలిపోతున్నాయి. వీటిని వెలికితీయడం కొరకు ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపట్టిందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అలాగే రేషన్‌షాపుల ద్వారా రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని, అరలీటరు కిరోసిన్, అరకేజీ చక్కెర ఇస్తాము అంటున్నారు. కానీ, ఈ రోజు నిత్యావసర వస్తువుల ధరలు దాదాపు 200, 300 శాతం వరకూ పెరిగిపోయాయి. ఈ పెరిగిన రూపేణా మీరు ఒక వారానికి సరిపడా సరుకులు ఇచ్చేసి, మిగిలిన మూడు వారాలు పస్తులు ఉండాలా అధ్యక్షా. ఈ రోజున సామాన్య మానవుడు సరుకులు కొనుక్కునే విధంగా ఉన్నాయా, అన్నీ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఎక్కడ చూసినా ఆదాయాలు పెరగడంలేదు కానీ, ఖర్చులు మాత్రం పెరిగిపోయాయి. ఈ పరిస్థితులలో సామాన్య మానవుడి జీవన ప్రమాణాలను పెంచడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటోందో తెలియజేయాలి. ఈ ప్రభుత్వ హయాములో ప్రజాపంపిణీ వ్యవస్థ మాత్రం భ్రష్టుపట్టిపోయిందని తెలియజేస్తున్నాను. రెండు రూపాయల కిలో బియ్యానికి సంబంధించి మిల్లర్లు అక్రమంగా తరలించి, వాటిని పాలిష్ పట్టించి, లెవీ ధాన్యంగా అందజేస్తున్నా, ప్రభుత్వానికి మాత్రం ఎటువంటి స్పందనా లేదు. గ్రామస్థాయి నుండి, హైదరాబాదు నగరం వరకూ తీవ్ర అవినీతి, అవకతవకలతో ప్రజాపంపిణీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిపోయింది. ఇక మండలాలలో స్టాక్ పాయింట్ నుండి సరుకు నల్ల బజార్లకు తరలిపోతున్నా, అధికారులు మాత్రం మామూళ్ళ మత్తులో జోగిపోతున్నారు, ఏవీ పట్టించుకోవడం లేదు, ఏ విధమైన చర్యలు కూడా తీసుకోవడం లేదు. నిత్యావసర వస్తువుల చట్టానికి అధికారులు తూట్లుపొడుస్తున్నారు. అలాగే ఇన్‌ఛార్జుల ఆధ్వర్యంలో రేషన్ షాపులు నడుస్తున్నాయి. అలాగే బినామీ పేర్లతో చాలా రేషన్ షాపులు ఉన్నాయి. అధ్యక్షా, రేపు మహిళా దినోత్సవం జరుపుకోబోతున్నాము, మహిళా సాధికారత కోసం పెద్దపీట వేస్తామని అంటున్నారు. ఈ విషయమై గతంలో మంత్రిగారిని రేషన్ షాపుల డీలర్ షిప్పులకు సంబంధించి మహిళలకు ఏమైనా కేటాయిస్తారా అని అడగడం జరిగింది. కానీ అప్పుడు ఆయన అటువంటిది ఏమీ లేదని అన్నారు. అధ్యక్షా, కొన్ని రేషన్ షాపుల డీలర్ షిప్పులు అయినా మహిళలకు కేటాయించవలసిందిగా ఈ సందర్భంగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా గవర్నరు గారి ప్రసంగంలో కానీ, బడ్జెట్ ప్రసంగంలో కానీ, 2009-10 సంవత్సరానికి దాదాపు 156 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిందన్నారు. అలాగే, జలయజ్ఞం ద్వారా కొన్ని లక్షల ఎకరాల ఆయకట్టును క్రొత్తగా సాగులోకి తీసుకువచ్చామని, వాటిని స్థిరీకరించామని అంటున్నారు. మన రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినపుడు, నిత్యావసర వస్తువుల ధరలు పెరగాలా, తగ్గాలా? ఈ విషయం ఏ చిన్న పిల్లవాడిని అడిగినా రేట్లు తగ్గాలని అంటారు. కానీ, ఈ రోజున ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి, ఇది వాస్తవ విరుద్ధంగా ఉంది. ఇది ప్రభుత్వం చెప్పేది తప్పు అయినా అయి ఉండాలి, లేదా ఇవన్నీ ప్రభుత్వం ప్రక్కదారి పట్టించడం తప్ప వేరొకటి కాదు. గ్రామాలలో ఇచ్చే సరుకులలో చాలా మటుకు నిత్యావసర వస్తువులను తగ్గించి ఇస్తున్నారు. చాలావరకు రేషన్ షాపులు నెలలో ఎప్పుడు తీస్తారో, ఎప్పుడు మూస్తారో కూడా తెలియడం లేదు. నిత్యావసర వస్తువుల

చట్టం క్రింద మొన్న మంత్రిగారిని అడిగినప్పుడు కూడా దాదాపు నాలుగు వేల కేసులు బుక్ చేశామన్నారు. ఇందులో ఎంతమందిని అరెస్ట్ చేశారని అడిగితే, గతంలో అంటే 2009లో అప్పటి ముఖ్యమంత్రిగారు 47 మంది మీద కేసులు పెట్టి, అరెస్ట్ చేశామన్నారు. అంటే, 4,000 మంది మీద కేసులు పెట్టి, 47 మందిని అరెస్ట్ చేశారు. అంటే, "కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా" ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఇప్పటివరకూ దాదాపు రాష్ట్రంలో 43,000 ఫెయిర్ ప్రైస్ షాపులు ఉన్నాయి. దీనిలో దాదాపు రెండు కోట్ల తెల్ల రేషన్ కార్డుదారులలో ఎంతమంది రేషన్ షాపులకు వెళ్ళి రేషన్ తీసుకుంటున్నారో, వాస్తవంగా పరిశీలించాలి. ఎంతమంది పేదవారికి ఈ రేషన్ అందుతోందనే విషయాన్ని కూడా పరిశీలించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇందులో పేదవారికి కాకుండా, ఎంత రేషన్‌ను ప్రక్కదారి పట్టిస్తున్నారు, ఎంత డబ్బు అక్రమార్కులు స్వాహా చేస్తున్నారు, ఇవన్నీ వాస్తవ రూపంలో పరిశీలన చేయాలని ఈ ప్రభుత్వాన్ని నేను హెచ్చరిస్తున్నాను. ఒకప్పుడు పెళ్ళిళ్ల జరిగేటప్పుడు పప్పన్నం ఎప్పుడు పెడతారని అంటూ ఉంటారు, కానీ ఈ రోజున పప్పన్నం పెట్టడమే ఒక కాస్ట్‌లీ ఐటం అయిపోయింది, ప్రస్తుతం వాస్తవ పరిస్థితులు ఆ రకంగా ఉన్నాయి. ఏది ఏమైనా పేదలకు పప్పన్నాన్ని దూరం చేసే రాజకీయ నాయకులకు, పాలక సభ్యులకు గానీ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించకపోతే రాజకీయ పస్తులు తప్పవని ఈ సందర్భంగా నేను హెచ్చరిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఏ పెళ్ళిళ్ళ గురించి చెపుతున్నారు, అన్ని పెళ్ళిళ్ల చాలా విశాలంగా జరుగుతున్నాయి. మనం అందరం విఐపిల పెళ్ళిళ్ళకు వెడుతుంటే, అక్కడ విపరీతమైన ఖర్చులు ఉంటున్నాయి. ఇది సరైన పద్ధతి కాదని కొంతమంది అంటున్నారు, ఎందుకంటే మనం అందరికీ మార్గదర్శకంగా ఉండాలి కాబట్టి, ఆ విషయంలో కొంచెం ఏమైనా చెయ్యాలి.

శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ, ధరలు తగ్గించాలని అందరూ అంటున్నారు, ఆ మాటలు శాసన సభ, శాసన మండలి లోపలే ఉంటున్నాయి కానీ, చేతల వరకూ వచ్చేసరికి శాసన సభ గోడలు కానీ, శాసన మండలి గోడలు కానీ దాటి బయటకు వెళ్ళడం లేదు. ఏది ఏమైనా పప్పన్నాలకు సైతం దూరం చేసే పాలకులకు ధరలు తగ్గించకపోతే, రాజకీయ పస్తులు తప్పవని హెచ్చరిస్తూ, ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు (కృష్ణా ) : అధ్యక్షా, పెళ్ళిళ్ళ విషయం వచ్చింది కాబట్టి, దీనికి రిలవెంట్ అనుకుని మీ ద్వారా ఒక విషయం మనవిచేస్తున్నాను, పెళ్ళిళ్ల జరిగేటప్పుడు వాళ్ల ఎంతమందిని పిలుస్తారు, ఎన్ని లక్షలు ఖర్చు పెట్టుకుంటారు అనేది అనవసరం. నేను సుమారు 10 సంవత్సరముల క్రితం విజయవాడలో ఒక పెళ్ళికి వెడితే, అక్కడ దారి పొడుగునా, చాలా మంది ఖాకీ బట్టలతో ఉన్నారు, వాళ్ల పోలీసు వాళ్లో, లేక పోతే హైర్ తెచ్చుకున్న షామియానా వాళ్లో నాకు అర్థం కాలేదు. కారు దిగి ఇద్దరు ముగ్గురిని అడిగితే, లేదండీ, మేము హైర్ పీపుల్‌మని చెప్పారు. హోం మినిస్టర్‌గారిని మేము కోరేదేమిటంటే, 100 మంది ఉండే చోట, లేక తిరనాళ్ళప్పుడు, పోలీసులు వెళ్ళడం న్యాయం. ఎవరింట్లో పెళ్ళి అయితే, ఆ దార్లు అన్నీ మీ పోలీసులు కాపలా కాయాలా? వాళ్ల 100 మందో, వెయ్యి మంది గానీ అంత కంటే ఎక్కువ ఉంటే, వారందరికీ పోలీసులు వెళ్ళాలా? What does it mean, the State is behind them, అదే హైటెక్ సిటీలో 10,000 మందో, 20,000 మందో హైటెక్ సిటీలో ఫంక్షన్‌కు వస్తుంటే, he charge them, ఒక లక్ష రూపాయలో, రెండు లక్షలో, మూడు లక్షలో వాళ్ళకు ఛార్జ్ ఇవ్వండి. Why should allow my State to stand behind them, State is a State and Police is a law. నాకు నిజంగా ఇప్పటికీ అర్థం కాలేదు, ఈ ప్రశ్నను సభలో

రెండు మూడు సార్లు కూడా రెయిజ్ చేయడం జరిగింది, కానీ, ఇప్పటికీ నేను మీకు మనవి చేసేదేమిటంటే, State is the State. పోలీసు అంటే, పోలీసు. This is law. వాళ్లు దగ్గరకు వెళ్ళి పెళ్ళి చూశారు, వాళ్లు వెళ్ళవలసిన అవసరం లేదు. కానీ పబ్లిక్ ఇష్యూస్ గానీ, లేక తిరనాళ్ళ సందర్భంలో వాటికి ప్రభుత్వం మరియు మున్సిపాలిటీలు కూడా ఖర్చు పెడతాయి. కానీ, పెళ్ళిళ్ళకు, ఫంక్షన్లకు పోలీసులు వెళ్ళడం ఏమిటి? My police, my Government, వీళ్లు వెళ్ళవలసిన అవసరం ఏమిటని అడుగుతున్నాను. అలాంటి సందర్భాలలో మీకు ట్రాఫిక్ ఇబ్బందులు వచ్చినా, మీరు ఛార్జ్ చేయాలని అంటున్నాను. అటువంటిదేమీ లేకుండా, మేడం (హోం మినిస్టర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ,) నేను మీ గురించి చెప్పడం లేదు, I request you ...

MR. CHAIRMAN : That is different. Law and Order is a public issue.

SRI PALADUGU VENKATA RAO: That is different. Law and Order is a public issue, take it off. వాళ్లు ఏదో ఫంక్షన్లు పెట్టుకుని, పోలీసులను పెట్టడం ఏమిటండీ? They were not charging.

మ.1.10

SRI TIRUMALA SRINIVASULU: Chairman, normally, at the request of the private parties, when the police personnel are being deputed to attend the private parties / programmes, we are charging them. But, here I don't know whether it is being implemented or not in our state. But when the Government is deputing some of its staff to a particular function, their services are being charged. As per the statutory provisions, it is to be charged. I don't know the prevailing practice here. The Government should take immediate steps to depute its team to other states so as to study the existing practice and procedure there so that we can evolve some perfect system.

SRI SHIVARAM REDDY: It's not our duty.

శ్రీ పాలడుగు వెంకటరావు : సర్, ప్రైవేటు వారికి పోలీసులను ఇవ్వవద్దని అంటున్నాను. I don't want to have my police at that place......... I don't want to have this suppression that is why I am asking respected Minister.

శ్రీ బి. చంగల్రాయుడు (కడప) : సర్, ప్రైస్ రైజ్ గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొట్టమొదటిసారిగా మీకు ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. ధరలు పెరిగిన మాట వాస్తవమే, పెరగలేదని కాదు.

శ్రీ పాలడుగు వెంకటరావు : సర్, ఒక సబ్జెక్ట్ మధ్యలో వచ్చిన దాని గురించి మంత్రి గారు ఇక్కడే వున్నారు కాబట్టి, వారు జవాబు చెబితే బాగుంటుంది.

శ్రీ వైవిబి రాజేంద్ర ప్రసాద్ ( కృష్ణా ) : అధ్యక్షా, ఈ మధ్య జరుగుతున్న పెళ్లిళ్ల గురించి చర్చ వచ్చింది కాబట్టి ఒక సబ్మిషన్. పెద్దలు పాలడుగు వెంకట్రావు గారు మాట్లాడుతూ గవర్నమెంట్ ఎందుకు ప్రైవేటు వారికి సెక్యూరిటీని ఇవ్వాలని అన్నారు. అటువంటి పెళ్లిళ్లకు మనం వెళ్లి ఎంకరేజ్ చేస్తున్నామని కూడా అన్నారు. అది ఒక యాంగిల్.

ఇటీవల ఒకరు రూ.40 కోట్లు పెట్టి 10 రోజుల పెళ్లి చేసారనిఎలక్ట్రానిక్ మీడియాలో, ప్రింట్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేసారు. నిన్న జరిగిన పెళ్లి గురించి కూడా పెద్ద ఎత్తున బూస్టప్ చేసారు. కాని వాస్తవంగా రాష్ట్రంలో వున్న పరిస్థితి ఏమిటంటే, పేద వారు తమ ఇళ్ల దగ్గర పెళ్లిళ్లు చేసుకోలేక ఏ యాదగిరి గుట్టకో పది మంది చుట్టాలను తీసుకెళ్లి, ఇందాక మా సిస్టర్ చెప్పినట్లుగా ఆ పప్పన్నం కూడా పెట్టలేక, గుళ్లో పెళ్లి చేసుకుని వస్తున్నారు. మాకు మొక్కుంది, గుడికెళ్లామని చెబుతున్నారు. పాపం, వారు ఎవరినీ పిలవడం లేదు. అందువల్ల పెద్ద వారి ఇళ్లల్లో జరిగే పెళ్లిళ్లను గురించి ఎలక్ట్రానిక్ మీడియాలో, ప్రింట్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి, లైవ్ చూపించవలసిన అవసరం ఏముందని అడుగుతున్నాను.

శ్రీ బి. చంగల్రాయుడు (కడప ) : సర్, అందరూ పెళ్లిళ్లు, పెళ్లిళ్లు అంటున్నారు కాబట్టి ఆ సబ్జక్ట్ మీద ఇక్కడ ఛైర్మన్ గారు అర్ధగంట చర్చ కాని లేక గంట చర్చకు కాని అవకాశం ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : వేస్టేజ్ వుండకూడదు, ఆడంబరంగా ఖర్చు చేయకూడదని చెబుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం ఒక పత్రికను పెట్టాలని అప్లికేషన్ పెడితే దాని మీద పోలీసు ఎంక్వైరీ జరగాలి. దానికి యూజర్ ఛార్జెస్ క్రింద రూ.2000 వసూలు చేస్తామని, ఆ అమౌంట్ కడితేనే పోలీసు ఎంక్వైరీ చేస్తామని అన్నారు. సెక్యూరిటీ పెట్టుకోవడమనేది, పెళ్లి జరుపుకునే వారి బాధ్యత. కోటి రూపాయలు ఖర్చు పెట్టి పెళ్లి చేసుకునే వారు యూజర్ ఛార్జెస్ కట్టమంటే కడతారు.

SRI PALADAGU VENKATA RAO: No Sir, it's a right spirit as we understand గవర్నమెంట్ అంటే, it speaks about the Government. బాత్‌రూమ్‌లోనో మరొక చోటో త్రాగి పడిపోయే పరిస్థితి గవర్నమెంట్ గెస్ట్ హౌజ్ దగ్గర వుంటే, నేను చెప్పిన తరువాత బోర్డు పెట్టారు త్రాగకూడదని. ప్రైవేటు వ్యక్తులు చేసుకునే ఫంక్షన్స్‌కు మనకు సంబంధం లేదు. యూజర్ ఛార్జెస్ కట్టినా కూడా పోలీసులను వెళ్లనివ్వను. పోలీసులు అంటే, it speaks about the Government wherein the Police are highly respected. When you are running the Government you should have a proper system. అటువంటి వారిని ప్రైవేటు వ్యక్తుల పెళ్లిళ్లకు ఎట్లా పంపుతారు ? ప్రజలలో పోలీసులకు గౌరవం ఏముంటుంది ?

Even my Gun Man must be respected, అదెక్కడుందండీ ? నేను అంత దూరం వెళ్లడం లేదు. నేను మంత్రి గారికి చెప్పేది, యూజర్ ఛార్జెస్ కట్టినా సరే, కోటి రూపాయలు కట్టినా సరే మనకు ప్రైవేటు వ్యక్తుల పెళ్లిళ్లకు సంబంధం వుండకూడదు. My Govt. should not be at their beckon call I should get. I don't want to have my police at that place. అది గవర్నమెంటు చేతులలో వుండాలి తప్ప ప్రైవేటు వారి చేతులకు వెళ్ల కూడదు. ప్రైవేటు వ్యక్తుల చేతులలోకి వెళ్లగానే వారి విలువ పెరుగుతుంది, వారి బాసిజమ్ పెరుగుతోంది. వారికి డబ్బు వుంది, చదువు వుంది, పోలీసులను ఉపయోగించుకుంటున్నారు. ఇంత కంటే సమాజంలో ఏమి కావాలి ? I don't want to have this suppression, that is why I am appealing to the Minister.

మిస్టర్ ఛైర్మన్ : మీరు క్లబ్ చేస్తున్నారు. సెపరేట్‌గా డిస్కషన్ చేయాలి. ఎందుకంటే సెక్యూరిటీ పాయింటాఫ్ వ్యూ అన్నపుడు అన్ని ఫెసిలిటీస్ వుంటాయి కదా.

SRI PALADAGU VENKATA RAO: Why should I create security problem to me?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, పెద్దలు పాలడుగు వెంకటరావు గారు చెప్పిన విషయం ఆలోచించదగ్గ విషయం . తప్పకుండా ఆ విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తుంది. జనరల్‌గా వివిఐపిలు ఎక్కడకైనా పోతున్నపుడు సెక్యూరిటీ ఇవ్వడమనేది ప్రభుత్వ బాధ్యత కాబట్టి పోలీసులను ఇవ్వడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఆ విధంగా తీసుకోవడానికి కూడా అవకాశం వుంది కాబట్టి దానిని పరిశీలించి, తీసుకున్న నిర్ణయాన్ని సభ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

MR. CHAIRMAN: This matter is to be discussed thoroughly as it is not a simple matter.

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వానికి ఏ విధమైన సలహాలు ఇచ్చినా సరే, అందులో రాష్ట్ర ఖజానాను నింపడానికి ఎటువంటి సలహాలు ఇచ్చినా యాక్సెప్ట్ చేయడానికి సిద్ధంగా వున్నారు. పెళ్లి చేసుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలంటే, అందుకు కొంత ఫీజు కట్టాలని సలహా ఇచ్చినట్లయితే, దానికి ఎస్ చెప్పడానికి సిద్ధంగా వున్నారు.

( సభలో నవ్వులు )

శ్రీ డి. శ్రీధర్ బాబు : ప్రతిసారీ కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్ వస్తుందా లేదా అని చూస్తూ వుంటాము. ఒకసారి ఇటువంటి క్రిటిసిజమ్ వచ్చినపుడు దానిని కన్‌స్ట్రక్టివ్‌గా తీసుకోవలసిన బాధ్యత కూడా మా మీద వుంది.

( సభలో నవ్వులు )

శ్రీ బి. చంగల్రాయుడు : సర్, ప్రైస్ రైజ్ గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొట్టమొదటిసారిగా మీకు ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. ధరలు పెరగలేదని ఎవరైనా అంటే, వారు కళ్లు వున్నా గుడ్డి వాళ్ల క్రింద, చెవులు వున్నా చెవిటి వాళ్ల క్రింద లెక్క. అందువల్ల ధరలు పెరిగిన మాట వాస్తవం . ఈ మధ్య కాలంలో బియ్యం రేట్లు తగ్గిన మాట వాస్తవం . మనం అన్నీ నిజాలే మాట్లాడుకోవడం మంచిదని సభ ద్వారా తమ దృష్టికి కొన్ని విషయాలు తీసుకువస్తున్నాను.

శ్రీ వైవిబి రాజేంద్ర ప్రసాద్ : ఈ రోజు నామినేషన్ వేసిన సందర్భంగా అన్నీ నిజాలే చెప్పాలి.

( సభలో నవ్వులు )

మ.1.20

బి. చెంగల్రాయుడు: అధ్యక్షా, గతంలో కూడా నేను మీ దృష్టికి తీసుకువచ్చాను. ఎన్టీఆర్ గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నాదెండ్ల భాస్కరరావు గారు ఫైనాన్స్ మినిస్టర్‌గా వున్నప్పుడు సివిల్ సప్లైస్‌కు 2

రూపాయలకు కిలో బియ్యం పథకం నిమిత్తం 98 కోట్ల రూపాయలిచ్చారు. ఆనాడు రైస్ ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ 5 రూపాయల 25 పైసలు. బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ 2 రూపాయలు. అంటే 3 రూపాయల 25 పైసలు ప్రభుత్వం మీద పడుతోంది. ఈ రోజు ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ 17 రూపాయల 75 పైసలు. ఇక్కడ బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ 2 రూపాయలు. పోతే 15 రూపాయల 75 పైసలు ప్రభుత్వం మీద పడుతోంది. ఆ రోజు 98 కోట్ల రూపాయలైతే, ఈ రోజు 2 వేల 500 కోట్ల రూపాయలు ఈ సివిల్ సప్లైస్ మీద పెంచుతున్న మాట నిజమా, అబద్ధమా అనే మాట పరిగణనలోకి తీసుకోవాలి. అధ్యక్షా, బేసిక్‌గా నేను ఒక రైతును. ఒక ఎకరం మడి సాగు చేసేదానికి 500 రూపాయలు ఖర్చు అవుతోంది. ఈ రోజు 2,200 రూపాయలు ఖర్చు వస్తోంది. సర్ప్లస్ పంట వుంది. నో డౌట్. పోయిన సంవత్సరం కన్నా ఈ వికృతి నామ సంవత్సరంలో రెండు వరదలు, ఒక జల్ తుఫాన్, ఒక నిల్.. లైలా, మజ్నూ ఇన్ని వచ్చి పంట దెబ్బతిన్న మాట వాస్తవం. అయినా కూడా..

మిస్టర్ ఛైర్మన్: మజ్నూ ఎక్కడ వచ్చారండీ. మీరు కొత్తవి చెబుతున్నారు.

శ్రీ బి. చెంగల్రాయుడు: లైలాకు తోడు మజ్నూ వుండాలి కదా సార్. లైలాను మజ్నూ ఫాలో అయ్యిందనుకోండి సార్. జల్‌కు నిల్ అయ్యింది సార్. ఈ పరిస్థితుల్లో పంట దెబ్బతిన్న మాట వాస్తవం. కానీ, ఆంధ్రప్రదేశ్ రైతు తాను నమ్ముకున్నటు వంటి భూమిని, వచ్చినటువంటి నీటిని ఆధారంగా తీసుకుని పంట పండించి ఎక్సెస్ పంట తీసిన మాట వాస్తవమే. ఇక్కడ ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ పెరిగే దానికి కారణమేమంటే ఒక కూలీకి రూ.25 రూపాయల కూలీ ఇస్తున్నటువంటి పరిస్థితుల్లో ఈ రోజు 125 రూపాయలు కూలీ ఇవ్వాల్సిన పరిస్థితి వుంది. ఒక కాడి మడకకు ఈ రోజు రూ. 300 ఇవ్వాల్సి వస్తుంటే, అంతకుముందు రూ.100 ఇవ్వాల్సి వచ్చేది. రూ. 2 వేల నుండి రూ.2,200 వరకు ఒక ఎకరం మీద పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి వస్తున్నది అధ్యక్షా. అయినా ఈ రోజు రైతు రూ. 750 నుండి రూ.800 వరకు వడ్లు అమ్ముతున్నాడు. ఇక్కడ ఒక మెకానిజాన్ని గనుక గవర్నమెంట్ డెవలప్ చేయకపోతే, ప్రొడ్యూసర్‌కు, కన్స్యూమర్‌కు మధ్య మిడిల్‌మెన్ స్వాహా చేస్తున్నాడు. ఏదోఒక మెకానిజాన్ని కనిపెట్టి రైతు దగ్గర ప్రొక్యూర్ చేసినదాంట్లో కొంత శాతం మీరు తీసుకోండి. గవర్నమెంట్ మెకానిజంలో కొంత శాతం మీరు పెడితే పదహారున్నర రూపాయి కేజీ బియ్యం ధర పడుతుంది. అట్లాంటిది ఈ రోజు ఇరవై ఎనిమిది రూపాయలకు వచ్చింది, రీసెంట్‌గా పాత బియ్యమైతే ఇరవై నాలుగు రూపాయలకు కూడా వచ్చింది. There is a fall. But, మధ్యలో వున్నటువంటి వ్యక్తి ఇటు రైతుకు, కన్స్యూమర్‌కు మధ్య మింగేస్తున్నాడు. దానికి ఒక మెకానిజం డెవలప్ చేయాలని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

తరువాత, పెరిగిన బియ్యం ధరల దృష్ట్యా కూలీకి రూ. 121 రూపాయల కూలీ ఇస్తున్నాం. ఇంతకుముందు 12 మంది కూలీలతో ఒక ఎకరం నాటే వారు. ఈ రోజు 20 మంది కూలీలు డబ్బిస్తే గాని ఒక ఎకరం పండించే దానికి, ఎకరం నాటించే దానికి లేని పరిస్థితి వస్తున్నది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుంటే ప్రైస్ రైస్ పెరిగేదానికి కారణం ఇక్కడ ప్రొడక్షన్ కాస్ట్ కూడా పెరిగిందనేటటువంటి విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందులో అబ్‌నార్మల్‌గా పెరిగిన మాట అబద్ధం.. సారీ.. సత్యదూరమని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

రెండవది, నిన్న టమోటాలు మదనపల్లిలో రేట్లు లేక రోడ్ల మీద పోసేశారు, చెరువుల్లో, కుంటల్లో పోసేశారు. దానికి ఈ ప్రభుత్వం ఏదైనా ఒక పంథాని అనుసరించి, వారికి రూపాయి లెక్కన కట్టించి, అర్థ రూపాయికి ట్రాన్స్‌పోర్ట్ చార్జీ పెడితే, ఒకటిన్నర రూపాయికి హైదరాబాదులోనూ, మంచి మార్కెట్‌లోనూ

కూరగాయలు దొరుకుతాయి. నేనూ, మన మహ్మద్ జానీ గారు నాసిక్ వెళ్లాము. ఒక్క రూపాయికి ఉల్లిపాయ దొరుకుతున్నది. ఇక్కడ అరవై రూపాయలకు అమ్ముతున్నారు. ఏమిటిది? ఎవరైతే రైతులు పండిస్తారో, వాళ్లతో కొంత అగ్రిమెంట్ చేసుకోకపోతే, some mechanism ద్వారా మార్క్‌ఫెడ్ కావచ్చు, ఏదో ఒక రూపంలో పండించిన పంటకు 5 రూపాయల టమోటా జీవితాంతం మేం కొంటామని చెప్పి గవర్నమెంట్ రైతులతో అగ్రిమెంట్ అయితే..... రిలయన్స్ వాళ్లు అదేమాదిరిగా కొంటున్నారు, హెరిటేజ్ వాళ్లు కొంటున్నారు. గవర్నమెంట్ కొనలేని పరిస్థితి వస్తున్నది అధ్యక్షా. 5 రూపాయలకిస్తామని రైతులు క్యూలో నిలబడి, మనకి కావాల్సిన టమోటాలు సంవత్సరాంతం మనకిస్తారు అధ్యక్షా. ఒకటిన్నర రూపాయ టమోటా ఖర్చు, ట్రాన్స్‌పోర్టు, మెయింటెనెన్స్ పెట్టుకుంటే 7 రూపాయలకు కన్స్యూమర్ కొంటారు.దీన్ని మార్కెట్‌లో మనం 7 రూపాయలకు అమ్మేందుకు అవకాశముంటుంది.

నేను ఈ మధ్యనే ఒక పది లోడ్లు వడ్లు కొని ఆడించి కిలో పద్దెనిమిది రూపాయలకు జీలకర్ర మసూరా బియ్యం అమ్మించాను. ఇంక్లూడింగ్ ట్రాన్స్‌పోర్ట్ చార్జ్. మెయింటెయిన్ చేసిన వాళ్లకు యాభై పైసలు ఇప్పించాం. గవర్నమెంట్ అనుకుంటే అదొక పెద్ద పని కాదు. రైతుకు తగ్గించేదానికి ప్రయత్నం చేయాలి. రెండవది, కూరగాయల రేటు పెరిగిపోయిందంటున్నారు. ఇప్పుడు కూరగాయలు పండించే నాథుడే లేకుండా పోతున్నాడు. వర్షాలు విపరీతంగా నాలుగుసార్లు వచ్చి పండించిన పైరంతా దెబ్బతిని పోయింది. చేలల్లోని పంటంతా కుళ్లిపోయింది. అందువల్ల రేటు పెరిగింది. అందుకనే అధ్యక్షా, ఎవరైనా వుంటే మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లండి. మా ఇంట్లో పది టమోటా చెట్లు, పది బెండ చెట్లు, నాలుగు సొర చెట్లు వేసుకున్నాను. ఎందుకండీ నాకు భూమి లేక కాదు. వచ్చేపోయే వాళ్లకు చూపించడానికి. పది మంది వచ్చినప్పుడు చూడండిరా.. వంగ ఎంత బాగుంది, టమోటాలు బాగున్నాయా అని చూపిస్తున్నాను. వాళ్లలో ఇన్స్పిరేషన్ రావడానికి. వాళ్లు కూడా ఇలా పెరట్లో చెట్లు నాటుకోవాలి. వాళ్లకు కావాల్సిన కూరగాయలు వాళ్లు ఇళ్లలో పండించుకోగలిగితే, వాళ్లు పొద్దున్నే టీ త్రాగితే ఆ చెట్టుకు వేస్తున్నాము, గంజి నీళ్లు తీసుకుపోయి ఆ చెట్లుకు వేస్తున్నాము. ఇది రైతుల్లో గానివ్వండి, కన్స్యూమర్లలో గానివ్వండి అలాంటి సిస్టం డెవలప్ అయ్యేదానికి ఒక మెకానిజాన్ని కనిపెట్టాలని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు దీనికన్నా ముఖ్యమైంది సిమెంటు రూ. 250 కి చేరింది. అయితే, ఎస్సెన్షియల్ కమోడిటీలో అది లేదు. ప్రొక్యూర్‌మెంట్ రేటు వచ్చి రూ. 60 అవుతోంది. ట్యాక్స్‌లు రూ. 50 అవుతున్నాయి. రూ. 110 ఉండాల్సి వుంటే అది రూ. 250 లకి సిమెంట్ పోతున్నది. అదేమిటి అధ్యక్షా. దీని మీద కూడా తగు చర్యలు తీసుకోకపోతే, సామాన్యుడు ఇల్లు కట్టుకోలేని పరిస్థితి వస్తున్నది. అంటే సిమెంటు ఎస్సెన్షియల్ కమోడిటీస్ క్రింద రాదు కాబట్టి, దానికొక మెకానిజం కనిపెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంటుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇకపోతే ఒక్కొక్కటి తీసుకువస్తే ప్రతిపక్షాలన్నీ నిజాలని నమ్మారు. నేనేమీ మసిపూసి మారేడుగాయ చేయాల్సిన పని లేదు. ప్రభుత్వం వద్దనున్న మెకానిజాన్ని ఇంకా ఎన్‌హాన్స్ చేయాల్సిన పరిస్థితి వుంది. ఏదైనా ఒక పాజిటివ్ సలహా ఇచ్చారు. ప్రభుత్వానికి ఆదాయం పెరిగే పనులు కూడా చెబుతున్నారు. ఇంతకుముందు ప్రతిపక్షంలో వున్న వాళ్ల దగ్గర నేను కాసేపు కూర్చునే వాణ్ణి. ఏ విధంగా ప్రభుత్వాన్ని నడపాలనే విషయంలో.. ప్రభుత్వం ఇక్కడ వున్న వాళ్లదే కాదు, అక్కడున్నటువంటి వాళ్లది కూడా. ప్రజలు మనల్ని ఈ సభలోకి పంపించారంటే. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో మేము మీకు రేట్లు పెంచేస్తాం, లేకపోతే ఇంకా ఏదన్నా పదాలు చెబుతారా అధ్యక్షా. ఆల్‌ఫ్రీ అని కొందరంటున్నారు. అన్నీ ఉచితంగా మీ ఇంటికి పంపిస్తామంటున్నారు. ఇవేకాకుండా చికెన్ బిర్యానీ, మటన్ పలావ్ పంపిస్తామంటున్నారు. హార్లిక్స్, బోర్నవిటా,

థమ్స్ అప్ మూడూ కలిపి మీకే పంపిస్తామంటున్నారు. విడివిడిగా ఇస్తాం, లేదా అన్నీ కలిపే ఇస్తామంటున్నారు. అధ్యక్షా.. దీనికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంతో ఒక నిధిని ఈ సబ్సిడీ రూపంలో ఇచ్చేందుకు నిర్ణయించాలి. అది డెవలప్‌మెంటల్ యాక్టివిటీ కుంటుపడటానికి అది ఉపయోగపడాలి. మీరు వచ్చినటువంటి బడ్జెట్‌లో 35 పర్సంట్ ఉద్యోగస్తుల జీతభత్యాలకు, వాళ్ల పెన్షన్లకు, ఈ వృద్ధాప్య పెన్షన్లకు పోతుంటే, డెవలప్‌మెంటల్ యాక్టివిటీని ఎక్కడకు తీసుకుపోతారు? ఇంకొక్కసారి ఆలోచించాల్సిన పని వుంది. తప్పనిసరిగా, certain percentage of Budget should be allocated for Social Welfare measures and the remaining should be allocated for developmental activities. దీనికి సంబంధం లేకపోయినా వాళ్లకు కావాల్సిన విత్తనాలను మనం ప్రభుత్వపరంగా మనం సప్లై చేయాల్సి వుంది. ఏ గ్రామానికి ఆ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని, మంచి ఆకుకూరలు, మంచి పండ్లు అక్కడికక్కడే పండించే విధంగా మనం ఒక మెకానిజం డెవలప్ చేస్తే, మనకు అందనంత స్థాయికి రేట్లు పెరగవు. ఆకాశానికి పోవాల్సిన పనిలేదు. మన అరచేతిలోనే వున్నాయి. రేట్లు తగ్గించాల్సి వుంటే మనం ఒక మెసేజ్ ఇవ్వగలిగితే, కూరగాయల రేట్లను, పండ్ల రేట్లను తగ్గించే దానికి మంచి అవకాశముందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తూ, ఈ అవకాశం కల్పించిన మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ చిట్టచివరి సారిగా ఈ రేట్లు తగ్గించే మెకానిజంలో మమ్మల్ని అందర్నీ ఇన్‌వాల్వ్ చేయాలని, రైతు సంఘాలను కూడా ఇన్‌వాల్వ్ చేయాలని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. లేబర్ మూవ్‌మెంట్‌లో కూడా ప్రైస్ రైజ్ గురించి వాళ్లు కూడా రియలైజ్ అవుతున్నారు. నాంపల్లి నుండి ఎమ్మెల్యే క్వార్టర్లకు రావడానికి నలభై రూపాయలు ఆటో చార్జీ అవుతున్నది. ఎయిర్‌పోర్టు నుండి ఇక్కడకి వచ్చేదానికి రూ. 500 లు తీసుకుంటున్నారు. నేను బస్సు ఎక్కితే కడప నుండి ఇక్కడకు వచ్చేందుకు రూ. 300 లతో వచ్చేస్తున్నాను. బస్సు బదులు విమానంలో వచ్చి, వీళ్లకు రూ.500 లు ఇవ్వాల్సి వస్తున్నది. చూడండి. బస్సుకు రూ. 300 మాత్రమే. దీంట్లో ఉండే మతలబును కూడా పరిశీలించాలని ప్రతిపక్షంలో వున్నటువంటి పెద్దలను నేను కోరుకుంటూ, ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10.00 a.m, i.e., Tuesday, the 8th March, 2011.

(The House then adjourned at 01.30 p.m. to meet again tomorrow at 10.00 a.m, i.e., Tuesday, the 8th March, 2011.)